పేడ కుప్పను తలపిస్తున్న ప్రయాణ ప్రాంగణం.



9వ పేజీలో...

కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 13, జూలై 2026 16 పేజీలు

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం

పూర్తి సహకారం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఐదు ఎకరాల విలువైన భూమి కేటాయింపు
- కేంద్రీయ విద్యాలయం నాణ్యమైన, విద్యకు చిరునామా
- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్
- జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం తీసుకురావడంలో అందరి సమష్టి కృషి ఫలించింది
- తాత్కాలిక భవనంలో త్వరలోనే తరగతుల ప్రారంభానికి చర్యలు
- చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన మంత్రి అడ్లూరి





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎల్‌నినో ప్రభావంతో

2 లో..

ఆవిరవుతున్న మేఘాలు

- వర్షం రాక ఎండిపోతున్న వరి నారు మడి
- ఆరు తడి పంటలు వేయాలంటూ వ్యవసాయ అధికారులు సూచనలు



మంథని ప్రభాతవార్త:

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఖరీఫ్ సీజన్లో ఎల్ నినో ప్రభావంతో ఆకాశంలో వచ్చే మేఘాలు కూడా వర్షం కురిపించకుండా ఆవిరైపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ఈ సమయానికి కురవాల్సిన వర్షాలు కురవకపోవడంతో జిల్లా వ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు వరి నారు మడులు అలికి వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈపాటికి వరి నారు మొలిచి వారి నాట్లు పెట్టే సమయం గడిచిపోతున్న ఒక్క చుక్క వర్షం రాకపోవడంతో ఏం చేయాలో తెలియక రైతు ఆకాశం వైపు చూస్తున్నాడు. మండలంలో ఎక్కువగా వరి, పత్తి పంటలు రైతులు వేస్తారు. ఈ పంటలకు పూర్తిస్థాయిలో వర్ష పైనే ఆధారపడి పంటలు పండిస్తారు. ఎక్కువగా వర్షాధారం పై ఆధారపడడంతోపాటు, కాలువ నీరు పైన మరి కొంతమంది ఆధారపడి వ్యవసాయం చేస్తారు. తక్కువ మంది రైతులు బోర్లపైన ఆధారపడి వ్యవసాయం చేస్తారు. కాలం గడిచిపోతున్న వర్షాలు రాకపోవడంతో రైతుల ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇప్పటికే నెల రోజులు వ్యవసాయం వెనకకు పోయిందని ఇదే పరిస్థితి కొనసాగితే ఈ ఖరీఫ్ సీజన్ పంట వేసే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

16వ పేజీలో...



అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు

2 లో..

గొల్లపల్లి, ప్రభాతవార్త:

ధర్మపురి నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.ఆదివారం గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో కంకణాల వసంత-లక్ష్మణ్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం చేసిన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి, ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని అన్నారు.

ఆసుపత్రి ఏర్పాటుకు

2 లో..

గ్రహణం

నాలుగేళ్లుగా ముందుకు కదలని రామగుండం ఈఎస్ఐ ఆస్పత్రి

- ప్రమాదాల్లో గాయపడిన కార్మికులకు హైదరాబాద్ దారే దిక్కు
- అనుమతులు, నిధులు ఉన్నా పనులు మొదలుకాని దుస్థితి
- రాజకీయాలకు బలవుతున్న 60 వేల కార్మిక కుటుంబాల ఆశలు



ఆస్పత్రి ఏర్పాటుకు గ్రహణం!

గోదావరిఖని, ప్రభాతవార్త: .....

దేశానికి వెలుగులు పంచే బొగ్గును వెలికితీసే సింగరేణి కార్మికుల జీవితాల్లో మాత్రం వైద్య సేవల కొరత చీకట్లు నింపుతోంది. ప్రమాదాలకు నిలయమైన భూగర్భ గనులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల్లో రోజూ ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాలకు అత్యవసర సమయంలో అందుబాటులో ఉండాల్సిన వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి ఇప్పటికీ కలగానే మిగిలిపోయింది. కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చి, నిధులు కేటాయించినా నిర్మాణ పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభం కాకపోవడంతో సింగరేణి శాశ్వత, కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అనుమతులు వచ్చాయి... పనులు మాత్రం మొదలు కాలేదు

రామగుండం పారిశ్రామిక ప్రాంతం పరిధిలో సింగరేణి, ఎన్‌టీపీసీ, ఎఫ్‌సీఐ, ఆర్‌ఎఫ్‌సీఎల్‌తో పాటు అనేక పరిశ్రమల్లో పనిచేసే సుమారు 60 వేల మంది కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 2018లో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రికి ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.100 కోట్లకు పైగా నిధులు కూడా కేటాయించింది. అయితే స్థల ఎంపిక వివాదం ప్రాజెక్టు వేగాన్ని పూర్తిగా దెబ్బతీసింది. మొదట కేటాయించిన స్థలం సమాధుల సమీపంలో, చెత్త డంపింగ్ యార్డు పక్కన ఉండటంతో కేంద్ర బృందం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత స్థల మార్పు, అనుమతులు, టెండర్ల ప్రక్రియ పూర్తయినా నేటికీ భవన నిర్మాణం ప్రారంభం కాకపోవడం కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి రేకెత్తిస్తోంది.

వైద్యం కోసం నగరాల బాట... దారిలోనే ప్రాణాలు

ప్రస్తుతం రామగుండంలో చిన్న ఈఎస్ఐ డిస్పెన్సరీ మాత్రమే ఉంది. ప్రాథమిక చికిత్సకు పరిమితమైన ఈ కేంద్రంలో గుండెపోటు, తీవ్రమైన గాయాలు, ఊపిరితిత్తుల వ్యాధులు, గని ప్రమాదాల బాధితులకు అవసరమైన అత్యాధునిక వైద్య సదుపాయాలు లేవు. దీంతో బాధితులను సింగరేణి ఆస్పత్రి ద్వారా హైదరాబాద్, కరీంనగర్‌లోని పెద్ద ఆస్పత్రులకు తరలిస్తున్నారు. నాలుగు నుంచి ఐదు గంటల ప్రయాణంలో అత్యవసర చికిత్స అందాల్సిన కీలక సమయం వృథా అవుతోంది. ఈ ఆలస్యం కారణంగా అంబులెన్స్‌ల్లోనే ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. చికిత్స కోసం కుటుంబాలు ఆర్థికంగా కూడా తీవ్రంగా నష్టపోతున్నాయి.

రాజకీయాల మధ్య నలిగిపోతున్న కార్మికుల ఆశలు

ఆస్పత్రి నిర్మాణం అంశం ఇటీవలి కాలంలో రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపం, అధికార యంత్రాంగం నిరక్ష్యం వల్లే ఈ పరిస్థితి నెలకొందని ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. మరోవైపు, కార్మిక సంఘాలు మాత్రం ఆరోగ్యానికి సంబంధించిన అంశాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని కోరుతున్నాయి. ప్రెస్‌మీట్‌లు, ఆరోపణలకే పరిమితం కాకుండా నిర్మాణ పనులు వెంటనే ప్రారంభమయ్యేలా ప్రజాప్రతినిధులు ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాయి.

పనులు మొదలైతేనే వైద్య భరోసా

ఆస్పత్రి నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రస్తుత ఈఎస్ఐ డిస్పెన్సరీలోనే అత్యవసర వైద్య సేవలను విస్తరించాలని కార్మిక సంఘాలు సూచిస్తున్నాయి. ట్రామా కేర్, గుండె సంబంధిత చికిత్స, ఐసీయూ, నివుణులైన వైద్యులను తాత్కాలికంగా అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నాయి. అలాగే సింగరేణి యాజమాన్యం, ఈఎస్ఐ అధికారులు, రాష్ట్ర కార్మిక శాఖ, జిల్లా యంత్రాంగంతో ప్రత్యేక సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి నిర్మాణ పనుల పురోగతిని ప్రతి నెల సమీక్షించాలని సూచిస్తున్నాయి. దేశానికి ఇంధన భద్రతను అందిస్తున్న సింగరేణి కార్మికుల ఆరోగ్యం కూడా అంతే ప్రాధాన్యమనే భావనతో ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని కార్మిక కుటుంబాలు కోరుతున్నాయి. వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి ఇకపై ఫైళ్లకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో నిర్మాణం ప్రారంభమై త్వరగా ప్రజలకు అందుబాటులోకి వస్తేనే వేలాది కుటుంబాలకు నిజమైన వైద్య భరోసా లభిస్తుందని పారిశ్రామిక ప్రాంత ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.



ఎస్సీ ఉపకులాల అభివృద్ధికి 10 వేల కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

ఎస్సీ గ్రూప్1లోని 15 ఉపకులాల సమగ్ర అభివృద్ధి కోసం 10 వేల కోట్ల భారీ నిధులతో ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని,ఆ కార్పొరేషన్‌కు రాష్ట్ర సంఘ అధ్యక్షుడు సిరిపాటి వేణును చైర్మన్‌గా నియమించాలని జగిత్యాల జిల్లా మన బేడ బుడగ జంగాల సంఘం అధ్యక్షుడు కళ్యాణం శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా బేడ బుడగ జంగాల వర్గానికి చెందిన దాదాపు ఐదు లక్షల కుటుంబాలు నివసిస్తున్నాయని,వారిలో 80 శాతం మంది ఇప్పటికీ సరైన వసతులు లేక గుడిసెల్లోనే అత్యంత దీనస్థితిలో జీవనం సాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తమ వర్గానికి చెందిన అర్హులైన ప్రతి కుటుంబానికి గృహాలను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.ఉపకులాల సామాజిక, ఆర్థిక,విద్యా రంగాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు,జిల్లా కేంద్రంలో సంఘ భవన నిర్మాణం కోసం 500 నుంచి 600 గజాల స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, తరతరాలుగా సంప్రదాయ కళలను పరిరక్షిస్తూ జీవనం సాగిస్తున్న బుర్రకథ,బాగోతం కళాకారులను ప్రభుత్వం అధికారికంగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.వారికి తక్షణమే గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, పెన్షన్‌తో పాటు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ 1 గ్రూపులోని 15 ఉపకులాలకు చెందిన విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రాల పొందేందుకు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని, అదనపు కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో స్థాయిలోనే ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా ప్రక్రియను సులభతరం చేస్తూ ప్రత్యేక విధానాన్ని తీసుకురావాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన ద్వారా తమ వర్గ హక్కుల పరిరక్షణకు చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,సీనియర్ నాయకుడు మల్లు రవి,మంత్రులు దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు ఈ సందర్భంగా సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఇదే సమయంలో తమ వర్గ సమగ్ర శ్రేయస్సు కోసం ఎంపీ అర్వింద్ కుమార్,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య,స్థానిక ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు మద్దతుగా నిలిచి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా నాయకులు నాము శంకర్,కళ్లెం కళ్యాణ్,సిరిగిరి తిరుపతి,మోటం శంకర్,ఈర్ణల సంపత్, ఎదురుగట్ల ప్రసాద్,తూర్పాటి అంజన్న, సదువుల ఉదయ్,నాం గణాద్రి,ఎదురుగట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త:

ధర్మపురి నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.ఆదివారం గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో కంకణాల వసంత-లక్ష్మణ్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం చేసిన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి, ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని అన్నారు.అనంతరం మండలంలోని రంగధామునిపల్లి గ్రామానికి చెందిన పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు మహేందర్ సోదరుడు మనోహర్ వివాహ విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.తదుపరి గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఆవుల ప్రవీణ్ ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఆయనను పరామర్శించారు. ప్రవీణ్‌కు మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు తనవంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, ప్రధాన కార్యదర్శి జెల్లా అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు తడగొండ విజయ్, చిర్ర దిలీప్, మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, సర్పంచులు జెల్లా అఖిల, కాశ అంజలి గంగాధర్, నాయకులు కస్తూరి హరికిరణ్, అగ్గిమల్ల గ్రామ శాఖ అధ్యక్షుడు సట్ట ఎల్లయ్య, ఈర్నాల రాజేశ్వర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







ఎల్‌నినో ప్రభావంతో ఆవిరవుతున్న మేఘాలు

వర్షం రాక ఎండిపోతున్న వరి నారు మడి

ఆరు తడి పంటలు వేయాలంటూ వ్యవసాయ అధికారులు సూచనలు

మంథని ప్రభాతవార్త:

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఖరీఫ్ సీజన్లో ఎల్‌నినో ప్రభావంతో ఆకాశంలో వచ్చే మేఘాలు కూడా వర్షం కురిపించకుండా ఆవిరైపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ఈ సమయానికి కురవాల్సిన వర్షాలు కురవకపోవడంతో జిల్లా వ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు వరి నారు మడులు అలికి వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈపాటికి వరి నారు మొలిచి వారి నాట్లు పెట్టే సమయం గడిచిపోతున్న ఒక్క చుక్క వర్షం రాకపోవడంతో ఏం చేయాలో తెలియక రైతు ఆకాశం వైపు చూస్తున్నాడు. మండలంలో ఎక్కువగా వరి, పత్తి పంటలు రైతులు వేస్తారు. ఈ పంటలకు పూర్తిస్థాయిలో వర్షం పైనే ఆధారపడి పంటలు పండిస్తారు. ఎక్కువగా వర్షాధారం పై ఆధారపడడంతోపాటు, కాలువ నీరు పైన మరి కొంతమంది ఆధారపడి వ్యవసాయం చేస్తారు. తక్కువ మంది రైతులు బోర్లపైన ఆధారపడి వ్యవసాయం చేస్తారు. కాలం గడిచిపోతున్న వర్షాలు రాకపోవడంతో రైతుల ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇప్పటికే నెల రోజులు వ్యవసాయం వెనకకు పోయిందని ఇదే పరిస్థితి కొనసాగితే ఈ ఖరీఫ్ సీజన్ పంట వేసే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మేఘాలు వచ్చినా వర్షం లేదు

గత నెల రోజుల నుండి ఆకాశంలో నల్లని మేఘాలు కమ్ముకున్నా చినుకు పడడం లేదు. ఎల్‌నినో కారణంగా వాతావరణంలో తేమ తగ్గిపోయి, మేఘాలు ఏర్పడినా అవి వర్షంగా మారకుండా గాలిలోనే ఆవిరైపోతున్నాయి. వాతావరణ శాఖ వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడు తూ "ఎల్‌నినో సమయంలో సముద్రపు నీరు వేడెక్కి, గాలిలో తేమ తగ్గుతుందని ఫలితంగా మేఘాలు ఏర్పడినా వర్షపు చినుకులుగా మారలేకపోతున్నాయన్నారు . ఇదే ఇప్పుడు మంథని ప్రాంతంలో జరుగుతోంది" అని తెలిపారు .

పొలాలు, చెరువులు ఎండిపోతున్నాయి

సకాలంలో వర్షాలు లేకపోవడంతో మంథని ప్రాంతంలో చెరువులు, కుంటలు బీటలు వారుతున్నాయి. జూలై నెలలో గతంలో అనేకసార్లు వరదలు ముంచేతడంతోపాటు చెరువులు కుంటలు అలుగు పారేటివి అలాంటివి ఈసారి ఏ ఒక్క చెరువులో కూడా చుక్క నీరు కనబడడం లేదు. చెరువు కింద ఆయకట్టు రైతులు చెరువు నమ్ముకుని వ్యవసాయం చేస్తుంటారు. అలాంటి వారు ఈసారి ఏం చేయాలో పాలు పోవడం లేదు. కాగా రైతులు వరి పత్తి పంటలే కాకుండా ఆరు తరి పంటల వైపు మొగ్గు చూపాలని ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నిలపడడంతో నీటి ఉపయోగం తక్కువ ఉండే పంటల పైన దృష్టి సారించాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

ఓటరు ఎన్యుమరేషన్ మీ సేవ కేంద్రాల్లో ఉచితంగా నమోదు చేయవచ్చు

జిల్లా కలెక్టర్ కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు ఎన్యుమరేషన్ ఆన్లైన్ ప్రక్రియను మీ సేవ కేంద్రాల్లో ఉచితంగా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజల సౌకర్యార్థం మీ సేవ కేంద్రాల్లో ఓటరు ఎన్యుమరేషన్ ఆన్లైన్ ప్రక్రియను పూర్తిగా ఉచితంగా చేసే ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సేవకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇంటర్నెట్ సౌకర్యం లేని వారు లేదా స్వయంగా దరఖాస్తు చేయలేని వారు తమ సమీపంలోని మీ సేవ కేంద్రం లేదా బూత్ లెవల్ ఆఫీసర్ సహాయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్యుమరేషన్ సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఓటర్లు ద్వారా కూడా ఇంటి నుంచే స్వయంగా ఎన్యుమరేషన్ సమర్పించుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం పోర్టల్‌లో మొబైల్ నంబర్ లేదా నంబర్‌తో లాగిన్ అయి, ఎంపికను ఎంచుకుని, రాష్ట్రం, ఓటరు వివరాలు నమోదు చేయాలని సూచించారు. అనంతరం 2002 ప్రత్యేక ఓటరు జాబితా కు సంబంధించిన వివరాలను నమోదు చేయాలని తెలిపారు. 2002 ఓటరు జాబితాలో పేరు ఉన్న వారు తమ అసెంబ్లీ నియోజకవర్గం, పార్ట్ నంబర్, సీరియల్ నంబర్ వివరాలను నమోదు చేయాలని, ఒకవేళ 2002లో ఓటరుగా లేకపోతే పోర్టల్‌లోని సదుపాయం ద్వారా తల్లిదండ్రులు లేదా అర్హత కలిగిన సమీప బంధువుల 2002 వివరాలను గుర్తించి నమోదు చేయవచ్చని వివరించారు. వ్యక్తిగత వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా, మొబైల్ నంబర్ తదితర సమాచారాన్ని జాగ్రత్తగా పరిశీలించి అవసరమైతే సవరించాలని, అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేసి వివరాలను మరోసారి ధృవీకరించిన అనంతరం ఆన్లైన్లో సమర్పించాలని తెలిపారు. ఆన్లైన్లో ప్రక్రియ పూర్తయిన వెంటనే డౌన్‌లోడ్ చేసుకుని లేదా స్క్రీన్‌షాట్ రూపంలో భద్రపరచుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి అర్హ ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా ఎన్యుమరేషన్ ఆన్లైన్ లో సమర్పించాలని కోరారు. సందేహాలు ఉన్న వారు సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్, ఎన్నికల అధికారులను లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడిగా శనిగరపు మల్లేష్

-గోదావరిఖనిలో ఎన్నికలు -106 ఓట్లతో విజయం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా శనిగరపు మల్లేష్ ఎన్నికయ్యారు. స్థానిక ఫొటో భవన్‌లో ఆదివారం పెద్దపల్లి జిల్లా ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు.అధ్యక్ష పదవికి మూడు ప్యానెళ్ల మధ్య పోటీ నెలకొంది. శనిగరపు మల్లేష్ ప్యానెల్‌కు 106 ఓట్లు లభించగా, గుబ్బుల సుబ్రహ్మణ్యం ప్యానెల్‌కు 58 ఓట్లు, మిట్టపల్లి సమ్మయ్య ప్యానెల్‌కు 18 ఓట్లు వచ్చాయి. దీంతో శనిగరపు మల్లేష్ 51 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.ఎన్నికలను భైరం సతీష్, ఎలగందుల శ్రీనివాస్, ఎండి మహబూబ్, కొడిపెల్లి వాసురావు, కసిఓజ్జుల నరసింహాచారి ఎన్నికల అధికారులుగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా సంఘం అధ్యక్షుడు పోగుల విజయ్, ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, ఉదయ్‌కుమార్ తదితరులు పరిశీలకులుగా వ్యవహరించారు.విజయం అనంతరం శనిగరపు మల్లేష్ మాట్లాడుతూ తనను గెలిపించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఫొటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ఫలితాల అనంతరం విజేతలను సభ్యులు అభినందించి సంబరాలు నిర్వహించారు.



అధికారుల సమస్యలపై మంత్రి అడ్లూరికి వినతి

పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ అమలుకు చర్యలు తీసుకుంటానని హామీ

ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రిని కలిసి సమస్య వివరిస్తామని స్పష్టం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి అధికారుల పే అప్‌గ్రేడేషన్, పెండింగ్ పీఆర్‌పీ అమలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అధికారుల ప్రతినిధులు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులకు న్యాయంగా రావాల్సిన వేతన సవరణ, పీఆర్‌పీ అమలు అంశాలను మంత్రికి సమగ్రంగా వివరించారు.ప్రతినిధుల విజ్ఞప్తిని మంత్రి శ్రద్ధగా ఆలకించి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ నెల 14న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు ముఖ్యమంత్రితో సమావేశానికి అపాయింట్‌మెంట్ తీసుకుని, సింగరేణి అధికారుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రతినిధులు కోరారు. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించి సమస్య పరిష్కారానికి ముందుకు రావడంపై సింగరేణి అధికారుల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అధికారుల పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ అమలు వంటి డిమాండ్లు నెరవేరే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన రాగుల పరుశురాం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర అధ్యక్షులు అమరగోని నర్సా గౌడ్‌రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ జగిత్యాల జిల్లాలో ఉన్న గీత కార్మికులు మరియు గౌడ కుల బాంధవులకు మనకు రావలసిన హక్కులపై పోరాటం చేయవలసిన బాధ్యత గౌడ కులస్తులైన ప్రతి ఒక్కరి పైన ఉన్నదని గౌడ జాతి హక్కుల కొరకు గౌడ కులానికి రావలసినటువంటి నిధులు వనరులపై హక్కులను సాధించేవరకు పోరాటం కొనసాగించాలని వారు అన్నారు ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి సమావేశాన్ని హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసి ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గాన్ని మరియు జిల్లా అధ్యక్షులను నియమించడం అయినది

బాల్య మిత్రునికి ఆర్థికసహాయం

బయ్యారం, జూలై 12, ప్రభాతవార్త:

బయ్యారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 పదోవ తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్య మిత్రుడు సుదర్శన్ అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న మిత్రులు రూ.62,500 సమకూర్చి ఖమ్మం వెళ్లి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్, వీరన్న, అనిల్, రవిరాజ్, సుధాకర్, కమలుద్దిన్, శరధ, జానీమియా, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు

వివాహిత మృతి భర్త, అత్తమామలపై కేసు నమోదు

ఓదెల, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి గ్రామానికి చెందిన చొప్పరి రిషిక (24) మృతి ఘటనపై ఆమె భర్తతో పాటు కుటుంబ సభ్యులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు పోలీసుల వివరాల ప్రకారం సుగ్లాంపల్లి గ్రామానికి చెందిన చొప్పరి భూమేష్ కుమార్తె రిషికకు సుమారు ఏడాదిన్నర క్రితం పిట్టల యల్లయ్యపల్లె గ్రామానికి చెందిన పిట్టల నవీన్‌తో వివాహం జరిగింది. రిషిక గుండ్లపల్లి గ్రామంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా విధులు నిర్వహిస్తోంది.ఫిర్యాదు మేరకు, వివాహం జరిగిన మూడు నెలల తర్వాత నుంచి భర్త నవీన్, అత్త పిట్టల విజయ, మామ పిట్టల కొమురయ్య, ఆడపడుచు పెండం రమ్య, ఆమె భర్త పెండం శ్రీకాంత్‌లు రిషికను అనుమానిస్తూ శారీరకంగా, మానసికంగా వేధించేవారని ఆరోపించారు ఈ వేధింపులను తట్టుకోలేక రిషిక ఈ నెల 3వ తేదీన మధ్యాహ్నం పారాకిట్ (కలుపు మందు) తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఆమెను హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా, చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు మృతురాలి తండ్రి భూమేష్ ఫిర్యాదు మేరకు భర్త నవీన్‌తో పాటు కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోత్కపల్లి ఎస్ఐ సనత్ రెడ్డి తెలిపారు.

ట్రాక్టర్ ని బావిలో వేసిన వ్యక్తి అరెస్ట్..రిమాండ్ కు తరలింపు

-ఎస్సై రమేష్

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండల కేంద్రంలో భూ తగాదాల్లో ట్రాక్టర్ ని బావిలో పడవేసి దాడికి పాల్పడ్డ మార్త లక్ష్మీరాజం అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ తెలిపారు.ఎస్సై కథనం ప్రకారం మార్త మల్లేశం లక్ష్మీరాజం అన్నదమ్ములు.... గత కొంత కాలంగా ఇరువురి మధ్య భూ వివాదం కొనసాగుతుంది,లక్ష్మీ రాజం తన వ్యవసాయ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి ట్రాక్టర్ దున్నుతున్న డ్రైవర్ మేడిశెట్టి శంకర్ పై రాయితో దాడి చేశాడని... అడ్డుకోబోయిన తనను చంపేస్తానని బెదిరించడంతో పాటు ట్రాక్టర్ ని బావిలోకి తోసి వేశాడని బాధితుడు మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడు లక్ష్మీ రాజంను ఆదివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. నిందితుని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుళ్లు కాదాసు రవి , తిరుపతి లను ఎస్సై రమేష్ అభినందించారు.

మెట్‌పల్లిలో మహిళ దారుణ హత్య

గొంతు కోసి హత్య చేసిన దుండగులు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలో ఆదివారం సాయంత్రం దారుణ ఘటన చోటుచేసుకుంది.పట్టణంలోని శాంతి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న కర్ర సుజాత (34) అనే మహిళను గుర్తు తెలియని వ్యక్తులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు.స్థానికుల సమాచారం మేరకు, సుజాత ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో దుండగులు ఆమెపై దాడి చేసి గొంతు కోసి హత్య చేసినట్లు ప్రాథమిక సమాచారం.. ఘటన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న వెంటనే మెట్‌పల్లి సిఐ, ఎస్ ఐ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి ఆధారాలను సేకరిస్తూ దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల కారణాలపై ఇంకా స్పష్టత రాలేదని, అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు మెట్ పల్లి పోలీసులు తెలిపారు.ఈ దారుణ ఘటనతో శాంతినగర్ కాలనీలో తీవ్ర కలకలం రేగింది. హత్య వెనుక వ్యక్తిగత విభేదాలా, ఇతర కారణాలా అనే అంశాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అదనపు బాధ్యతల భారంతో అంగన్‌వాడీల అవస్థలు

మేడిపల్లి /భీమారం, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్యం, విద్య, మహిళా సంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలపై రోజురోజుకు పెరుగుతున్న అదనపు పనిభారం సిబ్బందిని ఇబ్బందులకు గురిచేస్తోంది. మేడిపల్లి, భీమారం మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రస్తుతం అనేక ప్రభుత్వ కార్యక్రమాల బాధ్యతలతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పోషకాహారం అందించడం, ప్రీస్కూల్ విద్య, గర్భిణులు, బాలింతలకు సేవలు అందించడం వంటి ప్రధాన బాధ్యతలతో పాటు వివిధ యాప్‌లలో సమాచారం నమోదు, సర్వేలు, ఇంటింటి వివరాల సేకరణ వంటి పనులను కూడా నిర్వహించాల్సి వస్తోంది. దీనికి తోడు ఎస్ఐఆర్ ప్రక్రియ బాధ్యతలు అప్పగించడంతో పని భారం మరింత పెరిగిందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదనపు పనుల కారణంగా చిన్నారుల సంరక్షణ, బోధనకు కేటాయించాల్సిన సమయం తగ్గిపోతోందని, ఒకవైపు కేంద్రాల నిర్వహణ, మరోవైపు కార్యాలయ పనులు, ఫీల్డ్ డ్యూటీల మధ్య తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని అంగన్‌వాడీలు చెబుతున్నారు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది ప్రజలకు ఆన్‌లైన్ ప్రక్రియలపై అవగాహన లేకపోవడంతో ఎస్ఐఆర్ ఫారాలు నింపించుకోవడానికి ఆన్‌లైన్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. ఫారం నింపడం తెలియక పలువురు గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా




నిరక్షరాస్యులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా కనిపిస్తోంది. ప్రభుత్వ పథకాల అమలులో అంగన్‌వాడీ సిబ్బంది సేవలు ఎంతో కీలకమైనప్పటికీ, వారిపై ప్రతి కొత్త కార్యక్రమం బాధ్యతలు మోపడం వల్ల అసలు లక్ష్యమైన శిశు అభివృద్ధి, మహిళా సంక్షేమ కార్యక్రమాలకు ఆటంకం కలుగుతుందని పేర్కొంటున్నారు. అంగన్‌వాడీలపై అదనపు పనిభారం తగ్గించి, వారికి అవసరమైన సహకారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరుతున్నారు. ప్రజల అవసరాలు, ప్రభుత్వ కార్యక్రమాలు రెండూ సమర్థవంతంగా అమలు కావాలంటే క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందిపై పనిభారం కాకుండా సరైన ప్రణాళిక అవసరమని ప్రజలు కోరుతున్నారు.

కొత్త పరిశ్రమల స్థాపనతో యువతకు ఉపాధి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో కొత్త పరిశ్రమల స్థాపన వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి ఇండస్ట్రీస్‌ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీస్ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆది శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి సంస్థను ప్రారంభించారు. అనంతరం పరిశ్రమలోని వివిధ విభాగాలను పరిశీలించి, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశ్రామిక



రంగం అభివృద్ధితోపాటు ప్రాంత ఆర్థిక ప్రగతికి కూడా ఇటువంటి పరిశ్రమలు దోహద పడుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తూ పరిశ్రమల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.

వైభవంగా ఓదెల మల్లన్న పెద్దపట్నం-అగ్నిగుండ మహోత్సవాల్లో ప్రభుత్వ విప్

ఓదెల, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రం ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో పెద్దపట్నం-అగ్నిగుండ మహోత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ మహోత్సవాల్లో భాగంగా ఉదయం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ గణపతి పూజ, పుణ్యాహవాచనం, మండప స్థాపన, వీరభద్రారాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం డప్పు చప్పుళ్లతో శివసత్తుల పూనకాలు, ఆశారమంతుల ఆధ్యాత్మిక నృత్యాల మధ్య పోచమ్మ బోనాల ఊరేగింపు ఘనంగా సాగింది భక్తులు మదనం పోచమ్మ ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తదుపరి ఒగ్గు పూజారులు సంప్రదాయబద్ధంగా పెద్దపట్నం ఏర్పాటు చేయగా, బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్పు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, ధర్మకర్తలు, ఆలయ ఈవో బి. సదయ్య, అర్చక బృందం స్వామివారి ఉత్సవ విగ్రహాలను పెద్దపట్నంపై ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఒగ్గు పూజారులు స్వామివారి మహిమను, క్షేత్ర చరిత్రను భక్తులకు వివరించగా, భక్తులు భక్తి పారవశ్యంలో కథాశ్రవణం చేశారు ఈ మహోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన అగ్నిగుండ ప్రవేశం సోమవారం తెల్లవారుజామున నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మహోత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, ధర్మకర్తలు, ఆలయ ఈవో బి. సదయ్య, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమార్, ఆలయ సిబ్బంది విస్తృత ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా మహోత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, ఎస్ఐలు సనత్ రెడ్డి పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వీపు విజయ రమణారావు మాట్లాడుతూ ఆలయ పునర్ నిర్మాణం కోసం 15 కోట్లు మంజూరు చేసామని ఆలయానికి చుట్టూ సిసి రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలతో పనులు నడుస్తున్నాయని అన్నారుఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపాలిటీ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, జీలకుంట సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ నాయకులు పుప్పాల శంకర్ వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

జిల్లాలో 13న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

2.52 లక్షల మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 13న జగిత్యాల జిల్లాలో విస్తృత స్థాయిలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి తెలిపారు. జిల్లాలో 1 నుంచి 19 ఏళ్లలోపు మొత్తం 2,52,311 మంది పిల్లలకు ఈ మాత్రలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. నులిపురుగుల నివారణ ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక ఎదుగుదలలో జాప్యం వంటి సమస్యలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ మాత్రలు సురక్షితమైనవని, ప్రతి అర్హత కలిగిన చిన్నారికి తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలలు, ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఏదైనా కారణంతో ఈ నెల 13న మాత్రలు తీసుకోలేని పిల్లలకు ఈ నెల 20న మాప్‌అప్ కార్యక్రమం కింద మరోసారి ఆల్బెండజోల్ మాత్రలను అందజేస్తామని చెప్పారు. జిల్లాలోని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.

కోరుట్ల వార్త



అత్యవసర సమయంలో రక్తదానం చేసిన భీమారం యువకుడు

భీమారం, ప్రభాతవార్త:



నామపల్లి గ్రామానికి చెందిన జిట్టవేని జమునకు ఫిట్స్ రావడంతో జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. వైద్యులు రక్తం తక్కువగా ఉందని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఓ పాజిటివ్ రక్తం అవసరమవగా భీమారం మండల కేంద్రానికి చెందిన తొట్ల మాధవన్ వెంటనే స్పందించి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకుడ్ని వైద్యులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

సర్ పై హెల్ప్ డెస్క్

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని బాలాజీ రోడ్, రామ్ నగర్ చౌరస్తా వద్ద బిజెపి మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ ఆఫీస్ లో ఎస్ఐఆర్ నమోదు కార్యక్రమం 22, 24వార్డులకు సంబంధించిన 157, 158, 159, 166, బూత్ ల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. బీజేపీ రాష్ట్ర శాఖ, నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనుఫ్ రావు, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, నరేందర్ రెడ్డిలు వార్డులలో ఎస్ఐర్ నమోదు ప్రక్రియ లో భాగంగా హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి చదువుకోలేని వికలాంగులు, వృద్ధులు నమోదు ప్రక్రియలో సహాయ సహకారాలు అందజేశారు. చదువుకున్న యువతీ యువకుల సహకారంతో ప్రజలకు సర్ పత్రాలు నింపబడునని, ప్రజలు హెల్ప్ డెస్క్ ను ఉపయోగించుకోవాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనతా పార్టీ విభాగ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ బోగ రవికుమార్, పార్టీ జగిత్యాల జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్ కన్వీనర్ మాడవేని నరేష్, ఉపాధ్యక్షురాలుమాడవేణి స్వప్న, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, పట్టణ ఉపాధ్యక్షుడు గోనెల రాజశేఖర్, దేశవేని ప్రశాంత్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ కార్మికులకు అండగా ఉంటా

బిజెపి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కట్ట విజయకుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు జగిత్యాల జిల్లా బిజెపి కార్మిక విభాగం కన్వీనర్ కట్ట విజయ్ కుమార్ ను విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు ఆదివారం స్వర్ణకార సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బిజెపి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కట్ట విజయకుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని కార్మికులు వారికి చట్టపరమైన హక్కులు వారికి ప్రభుత్వం తరఫున న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అంతేకాకుండా విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలు వారికి అందేలా కృషి చేస్తాని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు,వంగళ భాస్కర్,కడార్ల రత్నయ్య తుమ్మనపల్లి గంగాధర్ తుమ్మనపల్లి కిరణ్ కుమార్, యెగ్యారపు వెంకటరమణ పురుషోత్తం, పట్టణ స్వర్ణకార సంఘం తాజా మాజీ అధ్యక్షులు కార్యదర్శులు గన్నేరువరం బుచ్చయ్య, గుగ్గిల్ల సత్యనారాయణ తదితరులు, పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ పరిశీలించిన కలెక్టర్

లోపాలు లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త, జూలై 12:



జిల్లాలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిషేక్ గోయెల్ ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కుంటాల, ముధోల్ మండలాల్లోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాలను సందర్శించి పనుల తీరును అంచనా వేశారు.కుంటాల మండలం కల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తొలుత సందర్శించిన కలెక్టర్, అక్కడ ఇప్పటివరకు పూర్తయిన డిజిటలైజేషన్ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల అప్‌లోడ్, డేటా ఎంట్రీ పురోగతిపై ఆరా తీశారు.అనంతరం ముధోల్ మండలం తరోడ గ్రామానికి చేరుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ఆన్‌లైన్ ప్రక్రియ, రికార్డుల నమోదు పనులను స్వయంగా తనిఖీ చేశారు. బిఎల్ఓ యాప్‌లో నమోదైన వివరాలను పరిశీలించి, ఫీల్డ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను ఎలాంటి తప్పులు లేకుండా, పూర్తి పారదర్శకతతో చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. డేటా నమోదులో తప్పులు జరగకుండా బిఎల్ఓలు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో కుంటాల తహసిల్దార్ కమల్ సింగ్, ముధోల్ తహసిల్దార్ శ్రీలత, తరోడ సర్పంచ్ అరిఫుద్దీన్, ఎంపీడీవోలు, బిఎల్ఓలు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసేవ ముసుగులో మట్టి మాఫియా గుట్టలను గుల్ల చేస్తున్న ప్రజాప్రతినిధి!

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి,మోరపల్లి గ్రామాల శివార్లలో ప్రకృతి సంపదపై అక్రమార్కుల కన్ను పడింది. నిబంధనలను తుంగలో తొక్కి, అధికారుల కళ్లు గప్పి, ప్రజాసేవ ముసుగులో సాగుతున్న ఈ మట్టి దోపిడీ పరాకాష్టకు చేరింది.గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడతామంటూ మైనింగ్ శాఖకు దరఖాస్తు చేసుకున్న ఒక ప్రజాప్రతినిధి, ఆ అనుమతులను అడ్డం పెట్టుకుని గుట్టలను గుల్ల చేస్తున్నారు. కేవలం ఒక్క రోజులోనే భారీ యంత్రాల సాయంతో వేల మెట్రిక్ టన్నుల మొరాన్ని తరలించి, పచ్చని చెట్లను నిలువునా నరికివేస్తూ పర్యావరణానికి కోలుకోలేని నష్టం చేకూరుస్తున్నారు.స్థానిక నియోజకవర్గ స్థాయి ముఖ్య నేత అండదండలతోనే ఈ దందా యథేచ్ఛగా సాగుతోందని,అందుకే మైనింగ్, అటవీ శాఖల అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వివరాల్లోకి వెళ్తే,జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి పరిధిలోని భూమిలో రెండున్నర ఎకరాలు,మోరపల్లి శివారులోని భూమిలో రెండున్నర ఎకరాల భూమి ఉంది.ఈ భూముల్లో ఉన్న గుట్టల నుంచి మట్టిని తవ్వి తీసేందుకు తాటిపల్లికి చెందిన ఓ ప్రజాప్రతినిధి గత నెల మైనింగ్ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. తాటిపల్లి గ్రామంలోని ఐదు వార్డులలో కొత్తగా రోడ్లు నిర్మిస్తున్నామని,ఆ నిర్మాణ పనులకు ఈ మొరం ఎంతో అవసరమని ఆయన తన దరఖాస్తులో పేర్కొన్నారు. ప్రజా అవసరాల కోసం,గ్రామాభివృద్ధి కోసం అడుగుతుండటంతో అధికారులు సైతం ప్రాథమికంగా పరిశీలించి వెయ్యి మెట్రిక్ టన్నుల మట్టిని తీసుకునేందుకు అనుమతులు మంజూరు చేశారు.అయితే,ఇక్కడే అసలు కథ మొదలైంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం మైనింగ్ శాఖకు చెల్లించాల్సిన రుసుమును సదరు ప్రజాప్రతినిధి చలానా కట్టకుండా, ప్రభుత్వ ఖజానాకు రావలసిన ఆదాయానికి గండి కొడుతూనే క్షేత్రస్థాయిలో తవ్వకాలకు శ్రీకారం చుట్టారు. ఊరి బాగు కోసం,ప్రజల సౌకర్యం కోసం రోడ్లు వేస్తున్నామనే నమ్మకాన్ని కల్పించిన సదరు నేత, ఆ మట్టిని గ్రామంలోని వార్డులకు కాకుండా ఇతర ప్రైవేటు అవసరాలకు, కమర్షియల్ వెంచర్లకు తరలిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ప్రజాసేవ పేరుతో ప్రభుత్వ భూమిని, ప్రకృతి ప్రసాదించిన ఖనిజ సంపదను అమ్ముకుంటూ సొంత లాభం చూసుకుంటున్న తీరుపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఒక్క రోజులోనే ఈ అక్రమ తవ్వకాలు విస్మయం కలిగించే రీతిలో జరిగాయి. సాధారణంగా నెల రోజుల పాటు నిదానంగా సాగాల్సిన పనులను,ఎక్కడ అధికారులు నిలదీస్తారో, ఎక్కడ స్థానికులు అడ్డుకుంటారో అనే భయంతో రాత్రికి రాత్రే ఊడ్చేసే వ్యూహం అమలు చేశారు.ఏకకాలంలో నాలుగు భారీ బుల్డోజర్లు,ఒక పొక్లెయిన్,పదుల సంఖ్యలో భారీ టిప్పర్ వాహనాలను రంగంలోకి దించారు. తెల్లవారుజాము నుంచే మొదలైన ఈ తవ్వకాలు అర్ధరాత్రి వరకు నాన్‌స్టాప్‌గా సాగాయి.వేల మెట్రిక్ టన్నుల మొరాన్ని క్షణాల మీద తవ్వేస్తూ, వాహనాల్లో నింపుతూ ఇతర ప్రాంతాలకు తరలించారు.ఒక్క రోజులోనే అక్కడి గుట్ట స్వరూపమే మారిపోయింది.పచ్చగా,ఎత్తుగా కనిపించే గుట్ట కాస్తా మైదానాన్ని తలపించేలా రూపాంతరం చెందింది.ఈ అక్రమ తవ్వకాల ప్రక్రియలో పర్యావరణానికి జరిగిన నష్టం అంతా ఇంతా కాదు.గుట్టపై ఉన్న మట్టిని తీసే క్రమంలో అక్కడ దశాబ్దాలుగా పెరుగుతున్న వృక్ష సంపదను యంత్రాల సాయంతో నేలమట్టం చేశారు.నిజానికి గుట్టపై ఉన్న కొన్ని చెట్లను మాత్రమే తొలగిస్తామని,అందుకు ప్రతిఫలంగా అటవీశాఖ నుండి సదరు కాంట్రాక్టర్ అనుమతి తీసుకున్నారు.కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పదుల సంఖ్యను దాటి వందలాది పచ్చని చెట్లను జెసిబిలతో పెకలించి వేశారు.పక్షులకు నిలయంగా,గ్రామానికి రక్షణగా ఉన్న ఆ గుట్టపై చెట్లను నరికివేయడంతో పర్యావరణ ప్రేమికులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందల చెట్లను నరికేస్తున్నా అటవీశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున మామూళ్లు చేతులు మారాయనే ప్రచారం జరుగుతోంది.ఈ భూములకు మరో ప్రాధాన్యత కూడా ఉంది. మోరపల్లిలోని మొత్తం 30.10 ఎకరాలు,తాటిపల్లిలోని 29.12 ఎకరాల ప్రభుత్వ భూమి విస్తరించి ఉంది.ఈ సువిశాలమైన స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఖిఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణం కోసం ఇటీవల ఉన్నతాధికారులు స్వయంగా వచ్చి స్థలాన్ని పరిశీలించారు.ఈ భూమి ప్రభుత్వ అవసరాలకు ఎంతో అనుకూలంగా ఉందని నివేదికలు కూడా సిద్ధం చేశారు.సరిగ్గా ఇదే అదను చూసిన సదరు ప్రజాప్రతినిధి,పాఠశాల నిర్మాణం జరిగితే భవిష్యత్తులో ఇక్కడి మట్టిని తాకడం సాధ్యం కాదని భావించి,ఎలాగైనా ఇప్పుడే మట్టిని తరలించి సొమ్ము చేసుకోవాలని ప్రణాళిక వేశారు. అందులో భాగంగానే అత్యంత వేగంగా, పక్కా స్కెచ్‌తో గుట్టను తవ్వే శ్రమకు పూనుకున్నారు.ఈ పరిణామాలు తాటిపల్లి, మోరపల్లి గ్రామాల్లో తీవ్ర కలకలం రేపాయి.తమ కళ్లెదుటే గుట్టలు కరిగిపోతుండటం,వందలాది చెట్లు కూలిపోతుండటాన్ని గమనించిన గ్రామస్థులు,యువకులు అధికారులకి ఈ విషయాన్ని తీసుకెళ్లారు.మైనింగ్, రెవెన్యూ అధికారులకు ఫోన్ల ద్వారా సమాచారం అందించారు. అయితే, అక్రమార్కులు మాత్రం తాము ప్రభుత్వ అనుమతితోనే, అన్ని రకాల పత్రాలు ఉంచుకునే తవ్వుతున్నామని, తమను అడ్డుకునే హక్కు ఎవరికీ లేదంటూ స్థానికులను బెదిరించే ధోరణిలో సమాధానాలిచ్చారు.కానీ నిబంధనల ప్రకారం వెయ్యి టన్నులకే అనుమతి ఉంటే,ఇక్కడ వేల టన్నుల మట్టి తరలిపోవడం, ఫీజు చెల్లించకపోవడం వంటి వాస్తవాలు క్షేత్రస్థాయి పరిశీలనలో స్పష్టమవుతున్నాయి.ఈ ప్రాంతంలో ఇలాంటి అక్రమ మట్టి మాఫియా సాగడం ఇదే మొదటిసారి కాదు. గతంలో జగిత్యాల రూరల్ పరిధిలోని నర్సింగాపూర్‌లో సైతం వందలాది ఎకరాల్లో ఇలాగే అక్రమంగా మట్టి, మొరం తవ్వకాలు జరిపి, అక్కడి గుట్టలను పూర్తిగా మాయం చేసేశారు. ఆ సమయంలోనూ మైనింగ్ శాఖ తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. అప్పట్లో కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే, ఇప్పుడు తాటిపల్లి, మోరపల్లిలో కూడా అదే తరహా ్నపిడీ పునరావృతమవుతోందని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారం వెనుక నియోజకవర్గ స్థాయికి చెందిన ఒక కీలక రాజకీయ నాయకుడి హస్తం ఉండటం వల్లే, కింది స్థాయి అధికారులు సైతం తనిఖీలకు రావడానికి భయపడుతున్నారని సమాచారం.ప్రజా ప్రతినిధులుగా ఉంటూ చట్టాన్ని గౌరవించాల్సిన వారే, ఈ విధంగా ప్రభుత్వ సంపదను దోచుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టడంపై ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి.ఊరి రోడ్డు పేరు చెప్పి ఇతర అవసరాలకు మట్టిని అమ్ముకోవడం పెద్ద కుంభకోణమని,దీనిపై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం కాగితాల మీద అనుమతులను చూపిస్తూ క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయకపోతే, భవిష్యత్తులో ఈ ప్రాంతంలో గుట్టలనేవి లేకుండా పోతాయని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,మైనింగ్ ఉన్నతాధికారులు స్పందించి,తక్షణమే తవ్వకాలను నిలిపివేసి,నిబంధనలు ఉల్లంఘించిన ప్రజాప్రతినిధిపై,అతనికి సహకరించిన అధికారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాటిపల్లి,మోరపల్లి గ్రామ ప్రజలు గట్టిగా కోరుతున్నారు.



ఆది వరహా స్వామి ఆలయ అభివృద్ధికి 32వేల రూపాయలు అందజేత

రామగిరి ప్రభాతవార్త



కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహస్వామి ఆలయ అభివృద్ధికి 32 వేల రూపాయలను వైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడు సిద్ధిర సురేష్, ఎనగందుల మునీందర్ లు ఆలయ చైర్మన్ ముస్కాల దామోదర్ కు ఆదివారం అందజేశారు.ఆదివారహ సన్నిధానంలో వైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడు సిద్ధిర సురేష్ మరియు మరియు కరీంనగర్ కిరాణా అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు ఎనగందుల మునిందర్ 32000 రూపాయలు అందజేశారు.ఆదివారహ స్వామి అభివృద్ధికి పాటుపడుతున్న చైర్మన్ తో పాటు డైరెక్టర్లకు అందజేయగా వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామి వారి చిత్రపటం స్వామివారి కండువా అందించారు. వారి కుటుంబ సభ్యులకు స్వామివారి ఆశీస్సులతో పాటు మంచి ఆయురారోగ్యాలు వారి వృత్తిపరంగా ఆర్థిక అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదివరహ దేవస్థానం చైర్మన్ ముస్కాల దామోదర్ మరియు డైరెక్టర్స్ బూస శ్రీనివాస్ గౌడ్,బొజ్జు సతీష్ ,కొంతం శ్రీనివాస్,గాజుల శ్రీనివాస్,చాట్ల రాయమల్లు,అనవేన శ్యామలసదయ్య,అర్చకులు వరప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీ సూర్య ధన్వంతరి క్షేత్రంలో వైభవంగా త్రయోదశి వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జ్యేష్ఠ మాస శుక్ల పక్ష త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల స్థానిక శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆదివారం రోజున విశేష పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు నరేష్ ఆధ్వర్యంలో ఉషా ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి,శ్రీ సూర్య ధన్వంతరి స్వామి వారికి శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం జరిపించారు.అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తులకు ఆలయ ప్రాంగణంలో కన్నులపండువగా ప్రత్యేక పల్లకి సేవను నిర్వహించారు.సూర్య భగవానుని అనుగ్రహం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ సంప్రదాయాల ప్రకారం స్వామివారికి ముడుపులు కట్టారు.ఆదివారం సూర్య భగవానునికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు కావడంతో,ఈ రోజున సూర్యదేవుని ఆరాధించడం వల్ల అష్టైశ్వర్యాలు,విజయం,కీర్తి ప్రతిష్టలతో పాటు సకల ఆరోగ్యాలు చేకూరుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ ఆరోగ్య ప్రదాయిని అయిన ఖిఅమృత నిర్గుండి కషాయాన్నిఖి ఉచితంగా వితరణ చేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ,ఛైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్,సహాయ కోశాధికారి గోపి,భారతల రాజసాగర్,పెద్ది శ్రీనివాస్,నాగరాజు,మండలాజు రవీందర్, హరీష్,రమేష్,లక్ష్మి నారాయణ,సుదర్శన్, హరికృష్ణ,విజయకుమార్,కోటగిరి సుదర్శన్ శంకర్,యాంసాని శంకరయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ఎన్యూమరేషన్ ఫామ్ నింపే విధానంపై అవగాహన

బయ్యారం,జూలై12,ప్రభాతవార్త:

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో సర్ కార్యక్రమంపై ఆదివారం సర్పంచ్ శాంతికిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్యూమరేషన్ ఫామ్ నింపే విధానాన్ని తెలియ జేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా వారంలో ఆరు రోజులు తీరికలేకుండా పనులకు వెళ్లే వారికోసం ఎన్యూమరేషన్ ఫారాలు నింపడం కోసం ఆదివారం బయ్యారం బయ్యారం గ్రామపంచాయతీలో బిఎల్ఓలు నింపి చేసిన ఎన్యూమరేషన్ ఫామ్స్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంటారని సర్పంచ్ శాంతి కిషన్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, పాలక వర్గం సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : రాష్ట్రంలోని పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని 11వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద లబ్ధిదారులైన దబ్బ హరిత నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి గృహప్రవేశంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు సహకారం తో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన పట్టణ పేదలకు ఇళ్ల మంజూరు చేస్తున్నామన్నారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ యాదవ్, వైస్ చైర్మన్ ఒంకారి నవీన్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రయీస్, కౌన్సిలర్లు అజయ్, ముకీమ్, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ గా బత్తుల నరేష్ నియామకం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ సామాజిక కార్యకర్త, దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల నరేష్ ను జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్‌గా నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బత్తుల నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. బత్తుల నరేష్ నియామకంపై 3వ వార్డు ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా తోగిటి అంజయ్య

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెటుపల్లి మాజీ ఎంపీపీ తోగిటి అంజయ్య ను నియమించినట్లు టిపిసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోగిటి అంజయ్య మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గాజేంగి నందయ్య, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ లకు కృతజ్ఞతలు తెలియచేసారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతుగా జిల్లా కార్యవర్గం తో కలిసి కట్టుగా కృషి చేస్తానని అన్నారు. స్వర్ణకార కుల బాందవుడు తోగిటి అంజయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించబడటం పట్ల మెటుపల్లి స్వర్ణకార సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి


ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



కోరుట్ల కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జగిత్యాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మోడల్ స్కూల్, ఇబ్రహీంపట్నం విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వేములకుర్తి గ్రామానికి చెందిన బాస భగత్ చంద్ర 3000 మీటర్ల పరుగు పందెంలో అద్భుత ప్రదర్శనతో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అలాగే ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన శివ సాయి 3000 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకాన్ని అందుకున్నాడు. జిల్లా విజేతగా నిలిచిన భగత్ చంద్ర మెదక్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జగిత్యాల జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా పీటీ ఉపాధ్యాయురాలు అనూష, విజేత విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఇల్లెందుల ప్రభాకర్ అభినందించి, రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు నరేష్, రాజేందర్, మహేష్, ఉజ్వల, శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

మల్లాపూర్ ఆర్ఎంపి-పీఎంపి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

మల్లాపూర్ ప్రభాతవార్త



జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మల్లాపూర్ మండల ఆర్ఎంపి-పీఎంపి సంఘ ఎన్నికల్లో నూతన కార్యవర్గం ఎన్నికైంది. సంఘం అధ్యక్షుడిగా మొగిలిపేట గ్రామానికి చెందిన పెరంబుదూరి రమణ, ఉపాధ్యక్షుడిగా మల్లాపూర్ గ్రామానికి చెందిన కొంపల్లి రాకేష్ మరియు కోశాధికారిగా రుద్ర రాంబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు జిల్లా కమిటీ ప్రతినిధులు, మండలంలోని ఆర్ఎంపి-పీఎంపి వైద్యులు అభినందనలు తెలిపారు. వైద్యుల సమస్యల పరిష్కారం, సంఘ బలోపేతం, సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది.జిల్లా అధ్యక్షులు కుసుమ శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రశేఖర రావు కోశాధికారి గూడా లక్ష్మీ నారాయణ గౌరాధ్యక్షులు గోదారపు జ్ఞానేశ్వర్ జిల్లా బండి సెంటర్ జిల్లా అధికార ప్రతినిధి బత్తుల అశోక్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ చందా శ్రీపతి జోడల్ ఉపాధ్యక్షులు జాగరి నర్సింలు వారి తోపాటు మండలానికి చెందిన వివిధ గ్రామాల చెందిన ఆర్ఎంపిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నియోజకవర్గ కన్వీనర్‌గా పైడిపల్లి

భూపాలపల్లి, జూలై 12, ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ గా పైడిపల్లి రమేష్ ను నియమించినట్లు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా భూపాలపల్లి జేఏసీ కన్వీనర్ గా కొనసాగిన పైడిపల్లి రమేష్ అనేక పోరాట ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు రిలే నిరాహార దీక్షలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.కాగా పైడిపల్లి రమేష్ ను భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ గా నియమించారు తన నియామకానికి సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.



జ్యోతిష్య శిఖామని బిరుదు అందుకున్న వెంకటేశ్వర్లు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



ఈశ్వరనారాయణ ఆస్ట్రో రీసెర్చ్ అకాడమీ,చీరాల,ఈశ్వరనారాయణ ఆస్ట్రో రీసెర్చ్ యూనివర్సిటీ,చీరాల వారి అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో మెటుపల్లి పట్టణానికి చెందిన తిప్పర్తి వెంకటేశ్వర్లు కు ఆదివారం జ్యోతిష్య శికామణి బిరుదుతో చీరాలలో సత్కరించారు.కాగా కాళేశ్వరం లోని శ్రీ ఈశ్వరీ మాత బోధనాలయము లో బ్రహ్మశ్రీ ఆచార్య శ్రీనివాస దైవజ్ఞ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ రధం మదనాచార్యులు,బ్రహ్మశ్రీ మునగాల యాదగిరీశ్వరాచార్యులు బోధనలో వెంకటేశ్వర్లు జ్యోతిశ్య విద్యను అభ్యసించి,విశ్లేషణా విభాగం లో విశేష ప్రజ్ఞ కనబరుస్తున్న బ్రహ్మశ్రీ తిప్పర్తి వెంకటేశ్వర్లు ను జ్యోతిష శికామణి బిరుదుతో సత్కరించడమైనదని నిర్వాహకులు డా దార్ల విజయలక్ష్మి, శ్రీనాధుని వసుంధర, ఇంకొల్లు వీరభద్రరావు, మంగళాపురపు కామేశ్వరి,డా చోడా ఆదినారాయణాచార్యులు,వ్యవస్థాపక అధ్యక్షులు డా చోడా శంకరాచార్యులు ప్రకటించారు. మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి తిప్పర్తి వెంకటేశ్వర్లు కు జ్యోతిశ్య శికామణి బిరుదు దక్కడం పట్ల మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్ష,కార్యవర్గం,సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం విజయవంతం

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని ముత్యంపేట గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరానికి ముత్యంపేటతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఉచిత వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు పొందారు. శిబిరంలో మైత్రి హాస్పిటల్ వైద్య బృందం ప్రజలకు గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో మైత్రి హాస్పిటల్ వైద్యుల సేవలు ప్రశంసనీయమని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మల్లాపూర్ అధ్యక్షుడు రేవెల్లి తిరుపతి, జిల్లా వైస్ గవర్నర్ గుంటుక చంద్రప్రకాశ్, జెర్సీ జోనల్ చైర్మన్ నగునూరి గంగాధర్, కార్యదర్శి మండ స్వామి..ల, కోశాధికారి కల్లెం నాగిరెడ్డి, డైరెక్టర్ గండ్ల శివప్రసాద్.., సర్పంచ్ ..తెలు నరేష్, వీడీసీ ....మారిపెల్లి ప్రసాద్.., మెట్‌పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ....వేలుముల శ్రీనివాస్ రావు, లయన్స్ సభ్యుడు సమ్మల్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహించి ఆరోగ్య సేవలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

.తంగళ్లపల్లి,ప్రభాతవార్త..

తంగడపల్లి మండలం టెక్స్ టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పలువురు లబ్ధిదారులకు సర్పంచ్ గడ్డం రచన చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ చెక్కుల మంజూరు కి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిగేలా రాజు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం రచన చోటు,కాంగ్రెస్



గ్రామ అధ్యక్షులు కొంపెల్లి శ్యామ్, గ్రామ ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్,వార్డు సభ్యులు ఒడ్డెపెల్లి రమ,మందాటి శారద,కొండ భరత్,స్థానిక నాయకులు శ్రీరామ్ నరేష్,దిడ్డి శ్రీనివాస్,భోగ రంగయ్య,గాలి వీరేశం,మామిడాల రమేష్,బండారి కిషన్,అడిగిప్పుల యమున,జంగంపల్లి భాగ్యలక్ష్మి, దికొండ జ్యోతి,పోతు అనిత తదితరులు పాల్గొన్నారు..

షోకాజ్ నోటీసులు జారీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన మండల కాంగ్రెస్ నాయకులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదివారము షోకాజ్ నోటీసులు జారీ చేసింది. గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా నిమ్మల తిరుపతి గౌడ్ ను పీసీసీ అధికారికంగా ప్రకటించగా మండలానికి చెందిన కొంతమంది నాయకులు పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఇటీవల పత్రికా సమావేశం నిర్వహించి నిరసన కార్యక్రమం తెలిపినట్లు షోకాజ్ లో తెలిపింది. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించినట్లు జిల్లా పార్టీ దృష్టికి వచ్చినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ షోకాజ్ లో వివరించారు. పార్టీ నియమావళి విరుద్ధంగా వ్యవహరించి, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించిన వారిపై ఎందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకోకూడదో షోకాజ్ నోటీస్ అందిన 48 గంటల లోపు జిల్లా కాంగ్రెస్ కమిటీకి వివరణ ఇవ్వాల్సిందిగా కోరింది. వివరణ సంతృప్తికరంగా లేనిపక్షంలో తదుపరి క్రమశిక్షణ చర్యలు ఎలాంటి నోటీస్ లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. సమాధానము ఇవ్వాలని కోరుతూ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఒరగంటి నరసింహులు, గుండెల్లి రాజు, ఎలుక రాజు, గంగి స్వామి, షేక్ నుశ్రాతుల్లా హుస్సేన్ లకు నోటీసులు జారీ చేసింది.

నేరెళ్ల బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం

కాంగ్రెస్ నేత టోని.. బాధితులకు న్యాయం జరగాలి.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.నేరెళ్ల ఘటన వల్ల అనారోగ్యంకు గురై చనిపోయిన గంధం గోపాల్ మృతికి మండల కాంగ్రెస్ పక్షాన శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు అక్రమ ఇసుక రవాణా ను ప్రశ్నించిన అమాయకులను పోలీసులతో కలిసి థర్డ్ డిగ్రీ ప్రయోగం చేసిన కేటీఆర్ వారి జీవితాలకు నైతిక బాధ్యత వహించాలని అన్నారు.అనారోగ్యంతో ఆర్థికంగా బాధితులు చితికిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.కేటీఆర్ ది అధికారంలో అహంకారం,ప్రతిపక్షం లో నిర్లక్ష్యం అని అన్నారు.అక్రమ సంపాదన తోనైనా బాధితులను ఆదుకోవాలని అన్నారు.ప్రజా ప్రభుత్వ పెద్దలు త్వరలో



నేరల్ల బాధితుల ను కలసి న్యాయపరమైన చిక్కులు తొలిగేలా కృషిచేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షులు మునిగాల రాజు,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరల్ల నర్సింగం గౌడ్,నాయకులు కటకం రాజు, శ్రీకాంత్,రాము,శ్రీను,పరుశురాం,బాలు,శ్రీనివాస్, చోటు, భరత్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మపెద్దిరాజుల ఆలయ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వగ్రామంలో పెద్దమ్మ ఆలయ నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు, కృప తో పెద్దమ్మ గుడి నిర్మాణం తొందరగా పూర్తి కావాలని ఆకాంక్షించారు,



కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పర్శ స్నేహలత ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు పర్శ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు శాత్రబోయిన లక్ష్మణ్, నాయకులు పర్శ రవి, నారాయణ, చంద్రయ్య, మైసయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

అట్లెటెక్స్ ఛాంపియన్షిప్ లో సత్తా చాటిన విద్యార్థి

తంగళ్లపల్లి,ప్రభాతవార్త..12వ



తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్స్, జూని యర్స్,మెన ్,ఉమెన్స్ అట్లెటెక్స్ ఛాంపియన్షిప్ లో ఎస్,ఆర్,ఆర్ విద్యార్థిని భూస రేవంతి బ్రాంజ్ మెడల్ సాధించి రాజన్న సిరిసిల్ల జిల్లాకు గర్వకారణంగా నిలిచింది అని కోచ్ లు గుర్రం బాబు, బానోతు నవీన్ లు తెలిపారు.ఈ సందర్భంగా కోచ్ బాబు,నవీన్ లు మాట్లాడుతూ విద్యార్థిని రేవతి క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించి రాణించాలని ఆకాంక్షించారు.

దళిత ఎమ్మెల్యేను అవమానించడం తగదు

జాజిరెడ్డిగూడెం, జులై 12 (ప్రభాత వార్త):

తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ ఎన్నికై రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ, ఆయన దళిత నాయకుడు కావడంతో సొంత పార్టీలోని కొందరు అగ్రకుల నాయకులు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ, ఆయన నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మాజీగ సామాజిక వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ చిప్పలపల్లి ధర్మయ్య ఆరోపించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల అభిప్రాయాలకు అనుగుణంగానే మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాలు జరుగుతున్నాయని, అయితే తుంగతుర్తిలో మాత్రం ఎమ్మెల్యే మందుల సామేల్ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ గాంధీభవన్‌లో ఫిర్యాదులు చేయడం, ఆయనను కించపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఒక దళిత ఎమ్మెల్యేకే పార్టీలో ఇలాంటి పరిస్థితి ఎదురైతే దళిత నాయకులకు కాంగ్రెస్ పార్టీలో ఎలా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. దళిత నాయకుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ఎమ్మెల్యే మందుల సామేల్‌కు పార్టీ అధిష్ఠానం పూర్తి మద్దతు ఇవ్వాలని వినతిపత్రంలో కోరినట్లు ధర్మయ్య తెలిపారు.

సిరిసిల్ల వార్త

మున్సిపల్ వైస్ చెర్మన్ పదవికి రాజీనామా చేయాలి

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆడెపు చంద్రకళ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ పదవికి రాజీనామా చేయాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆడెపు చంద్రకళ డిమాండ్ చేశారు. ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ఏ పేదవారికి అన్యాయం జరగకుండా పాలన కొనసాగుతుందన్నారు. సిరిసిల్ల మున్సిపల్ బిఆర్ఎస్ పాలకవర్గంలో వైస్ చైర్మన్ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం కోసం లక్ష రూపాయలు డిమాండ్ చేయడం దారుణం అన్నారు. ఉన్నత పదవిలో ఉంటూ పేదవాడికి న్యాయం చేయాలి కానీ వారి దగ్గర నుండి డబ్బులు వసూల్ చేయరాదన్నారు. ఎవరైనా దార్ల సందీప్ బాదితులు ఉంటే యెల్లే లక్ష్మీనారాయణ ను సంప్రదించలన్నారు, . ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, కౌన్సిలర్లు వెంగళ లీల , కూరపాటి శ్రీశైలం ఏం సి డైరెక్టర్ ఖాజా మొయినుద్దీన్ , లాయక్ సుల్తానా, రుద్ర శ్రీనివాస్, లింగంపల్లి గంగరాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

గాంధీ భవన్ కు తుంగతుర్తి కాంగ్రెస్ వివాదం

తిరుమలగిరి జూలై 12 ప్రభాతవార్త.

తుంగతుర్తి కాంగ్రెస్ వివాదం పరిశీలకుడిగా నియమితులైన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి శని ఆదివారం హైదరాబాద్ లో పి గాంధీ భవన్లో నియోజకవ ర్గంలోని ముఖ్యులతో వేరువేరుగా సమావేశం నిర్వహించారు. తొలుత మండలాల వారీగా పార్టీ ముఖ్య నాయకులతో శనివారం మాట్లాడి వారి స్టేట్మెంట్ రికార్డు చేశారు. వారంతా కాంగ్రెస్ మండల నూతన అధ్యక్షులను మార్చాలని కోరి నట్టు సమాచారం. పార్టీ నిబంధనల ప్రకారం కనీసం మూడేళ్లు కాంగ్రెస్ సభ్యత్వం కలిగి ఉన్న వారికే పార్టీ పదవులు ఇవ్వాలని, అందుకు భిన్నంగా ఎమ్మెల్యే సామేలు ఇటీవల కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మండల అధ్యక్ష పదవులు కట్టబెట్టారని ఆధారాలతో సహా వివరాలు శనివారం నాడు శ అందించినట్టు తెలిసింది వివాదం ఏమిటి, నియోజకవర్గంలో ఏం జరుగుతుందని ఆయన ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారంటున్నారు. ఆ తర్వాత ఎంపీ చామల కిరణ్కుమారెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి, పార్లమెంటు ఇన్చార్జి బసవరాజు సారయ్య, అసెంబ్లీ ఇన్చార్జి కొండేటి మల్లయ్య, వ్యవసాయ రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్నయాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య అభిప్రాయాలు శనివారం నాడు తీసుకుని రికార్డు రికార్డు చేశారని తెలిసింది కానీ ఆదివారం నాడు తుంగతుర్తి నియోజకవర్గం లోని మండలాల వారీగా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున గాంధీభవనకు తరలి వెళ్లారు ఆదివారం నాడు తుంగతుర్తి నియోజకవర్గ ముఖ్యనాయకులు మరియు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు తో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసే ఆయనతో మాట్లాడి అధిష్ఠానానికి నివేదిక ఇస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంటు జగ్గారెడ్డి చెప్పారు అని సమావేశానికి వెళ్లిన వారు తెలిపారు. సమావేశానికి వెళ్లిన వారిలో తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల నూతనంగా ఏర్పాటు చేసిన మండల అధ్యక్షులు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు యూత్ కాంగ్రెస్ నాయకులు పాతా కొత్త తేడా లేకుండా వివిధ మండలాల నుండి తల్లులు వెళ్లారు కాంగ్రెస్ నాయకులు దాదాపుగా వేల సంఖ్యలో తల్లి అధిష్ఠానానికి తమ గోడు వెలబుచ్చుకోవడం విశేషం అధిష్ఠానం నిర్ణయం మేరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేస్తారని దీంట్లో ఎలాంటి ఇబ్బంది లేదని కాంగ్రెస్ బలోపేతం కోసమే కాంగ్రెస్ నాయకత్వం పనిచేస్తుందని వారు అన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి.. సిరిపాటి వేణును చైర్మన్‌గా నియమించాలి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

ఎస్సీ గ్రూప్1లోని 15 ఉపకులాల సమగ్ర అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులతో ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, ఆ కార్పొరేషన్‌కు రాష్ట్ర సంఘ అధ్యక్షుడు సిరిపాటి వేణును చైర్మన్‌గా నియమించాలని జగిత్యాల జిల్లా మన బేడ బుడగ జంగాల సంఘం అధ్యక్షుడు కళ్యాణం శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జగిత్యాలలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.రాష్ట్రవ్యాప్తంగా బేడ బుడగ జంగాల వర్గానికి చెందిన దాదాపు ఐదు లక్షల కుటుంబాలు నివసిస్తున్నాయని, వారిలో 80 శాతం మంది ఇప్పటికీ గుడిసెల్లోనే జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన ప్రతి కుటుంబానికి గృహాలను మంజూరు చేయాలని కోరారు. ఉపకులాల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రూ.10 వేల కోట్ల నిధులతో ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో సంఘ భవనం నిర్మాణం కోసం 500 నుంచి 600 గజాల స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. సంప్రదాయ కళలను పరిరక్షిస్తూ జీవనం సాగిస్తున్న బుర్రకథ, బాగోతం కళాకారులను ప్రభుత్వం అధికారికంగా గుర్తించి వారికి గుర్తింపు కార్డులు, ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యం, పెన్షన్‌తో పాటు ఇతర సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ1 గ్రూపులోని 15 ఉపకులాలకు చెందిన విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియను సులభతరం చేయాలని, అదనపు కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో స్థాయిలోనే ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే ప్రత్యేక విధానాన్ని అమలు చేయాలని కోరారు. 2024లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన ద్వారా తమ వర్గ



హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీనియర్ నాయకుడు మల్లు రవి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎంపీ అర్వింద్ కుమార్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, సత్యం, కల్వకుంట్ల సంజయ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు తమ వర్గ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పాత్రికేయుల సమావేశంలో జిల్లా నాయకులు నాము శంకర్, కళ్లెం కళ్యాణ్, సిరిగిరి తిరుపతి, మోటం శంకర్, ఈర్ణల సంపత్, ఎదురుగట్ల ప్రసాద్, తూర్పాటి అంజన్న, సదువుల ఉదయ్, నాంగణాద్రి, ఎదురుగట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ సర్ కార్యక్రమం అమలును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత ఆదివారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయంతో పాటు జగిత్యాల రూరల్, అర్బన్ తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి అందిన దరఖాస్తులు, వాటి పరిశీలన, నమోదు, పరిష్కార ప్రక్రియ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సర్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టి, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కార్యాలయాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసి, దరఖాస్తుదారులకు తగిన సహాయం అందించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొంటున్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రమాణాలను పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ తనిఖీలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల రూరల్, అర్బన్ తహసీల్దార్లు హకీమ్, రామ్ మోహన్, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ఆకర్షణ

చొప్పదండిలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ

కాంగ్రెస్ లో చేరిన వివిధ పార్టీల నాయకులు

కొడిమ్యాల, ప్రభాతవార్త :



చొప్పదండి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల ప్రభావంతో కాంగ్రెస్ పార్టీలో చేరికలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొడిమ్యాల మండలంలోని కొండాపూర్, నర్సింహులపల్లి, చెప్యాల గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, యువకులు, కుల సంఘాల నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొండాపూర్, నర్సింహులపల్లి గ్రామాల ఉపసర్పంచ్‌లు రాజ్‌కుమార్, జిల్లెల నరేష్, కోనాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి రాజయ్య, చెప్యాల గ్రామ కుల సంఘాల నాయకులు, యువకులతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. వారికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుండటంతో ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా మరింత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తామని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో కనిపిస్తున్న అభివృద్ధి, ప్రజల పట్ల ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం చూపుతున్న చిత్తశుద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఉపకార వేతనాల పంపిణీ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు తోడ్పాటునందించే ఉద్దేశంతో జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండలి కార్యవర్గ సభ్యులు,సలహా మండలి సభ్యులు, విద్యాచేయూత కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలమ సంక్షేమ మండలి జగిత్యాల అధ్యక్షులు ఆయిల్నేని సాగర్ రావు మాట్లాడుతూ,పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు నిర్దేశించుకున్న పెద్ద లక్ష్యాలను చేరుకోవడానికి ఈ ఉపకార వేతనాలు ఒక చిరు సహాయం మాత్రమేనని, దీనిని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తాము స్థిరపడటమే కాకుండా, రాబోయే రోజుల్లో సమాజానికి,తమ సంఘానికి తిరిగి సహాయం చేసే స్థాయికి చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ మండలి మాజీ అధ్యక్షులు పురుషోత్తం రావు,మాజీ ప్రధాన కార్యదర్శి ఆయిల్నేని నరేందర్ రావు,విద్యా చేయూత కమిటీ సభ్యులు వంగపెల్లి వేణు మాధవ్ రావు,అన్నమనేని సంతోష్ రావు, బండారి వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొని విద్యార్థులకు నగదు బహుమతులను అందజేసి, వారిని అభినందించారు.



జగిత్యాల వార్త



తాళ్ల ధర్మారం గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

-బాధితునికి అండగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన సల్ల మల్లేశంకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ముప్పై రెండు వేల రూపాయల విలువ గల చెక్కును బీ ఆర్ ఎస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి ప్రత్యేక సహకారం, చొరవతో ఈ ఆర్థిక సాయం అంద చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు ఈ చెక్కును అందజేశారు. కష్టకాలంలో తమకు ఆర్థిక సహాయం అందేలా సహకరించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డికి, అలాగే తమకు అండగా నిలిచిన గ్రామ నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ల ధర్మారం గ్రామ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్. జానకి మృతి తీరని లోటు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



దక్షిణ భారతీయ సంగీత గాయకురాలు, ప్రముఖ సినీ గాయనీ మణి ఎస్. జానకి మృతి సంగీత ప్రపంచానికి తీరనిలోటు అని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు పేర్కొన్నారు. ఆదివారం ఎస్. జానకి మృతికి నివాళులర్పించారు. దాదాపు 45 వేల పాటలను పాడి శ్రోతల ను అలరించిన మహా గాయనీ అని కళా కారులు కొనియాడారు. రుద్రమ సాహితీ స్రవంతి అధ్యక్షురాలు చిందం సునీత, శ్రీపదాలు అనుశ్రీ, కళాశ్రీ అడ్మిన్స్ కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మీ, కటుకం కవిత, ములస్థం లావణ్య, ఓడెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్, డా. శ్యామ్ సుందర్ సంతాపం వ్యక్తం చేశారు.

విశ్వబ్రాహ్మణ కార్మికులకు అండగా ఉంటా

బిజెపి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కట్ట విజయకుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు జగిత్యాల జిల్లా బిజెపి కార్మిక విభాగం కన్వీనర్ కట్ట విజయ్ కుమార్ ను విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు ఆదివారం స్వర్ణకార సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బిజెపి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కట్ట విజయకుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని కార్మికులు వారికి చట్టపరమైన హక్కులు వారికి ప్రభుత్వం తరఫున న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అంతేకాకుండా విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలు వారికి అందేలా కృషి చేస్తాని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు,వంగళ భాస్కర్,కడార్ల రత్నయ్య తుమ్మనపల్లి గంగాధర్ తుమ్మనపల్లి కిరణ్ కుమార్, యెగ్యారపు వెంకటరమణ పురుషోత్తం, పట్టణ స్వర్ణకార సంఘం తాజా మాజీ అధ్యక్షులు కార్యదర్శులు గన్నేరువరం బుచ్చయ్య, గుగ్గిల్ల సత్యనారాయణ తదితరులు, పాల్గొన్నారు.



రైల్వే జట్టుకు క్రికెట్ కప్

గోదావరిఖని జేఎన్ స్టేడియంలో

రైల్వే-సింగరేణి టోర్నీ ముగింపు

రన్నరప్‌గా జీడీకే-I జట్టు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రైల్వే-సింగరేణి ఉద్యోగుల మధ్య స్నేహభావం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన రైల్వే-సింగరేణి క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా ముగిసింది. రైల్వేస్, సింగరేణి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నీలో జీడీకే-11 గ్రూప్, జీడీకే-1 గ్రూప్, సింగరేణి, రైల్వే జట్లు పోటీపడ్డాయి. హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో రైల్వే జట్టు అద్భుత



ప్రదర్శనతో విజేతగా నిలవగా, జీడీకే-1 జట్టు రన్నరప్‌గా నిలిచింది. మ్యాచ్‌లు క్రీడాభిమానులను అలరించగా, ఆటగాళ్లు పోటీతత్వంతో పాటు క్రీడాస్ఫూర్తిని చాటుకున్నారు. బహుమతి ప్రదానోత్సవానికి రామగుండం ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, 11ఏ గ్రూప్ ఏజెంట్ చిలక శ్రీనివాస్, రైల్వే ఐఆర్ఎస్ అధికారి శుభం పట్టుసరియా, పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రంగు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజేత, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా లలిత్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల్లో ఐక్యత, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడంలో క్రీడలకు విశేష ప్రాధాన్యం ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి టోర్నమెంట్ల నిర్వహణకు సింగరేణి తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రైల్వే-సింగరేణి ఉద్యోగుల మధ్య పరస్పర అనుబంధాన్ని ఈ పోటీలు మరింత బలోపేతం చేశాయని పేర్కొన్నారు. టోర్నమెంట్ నిర్వహణలో మల్లికార్జున్, జాన్ కెనడీ, రాజ్‌కుమార్, హరికృష్ణ, సంతోష్ కీలక పాత్ర పోషించారు. అధికారులు, ఉద్యోగులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లను ప్రోత్సహించారు.

తాడిచర్ల-2తో సింగరేణికి కొత్త ఊపు

ఆర్జీ-I ఏరియాలో ఘనంగా విజయోత్సవాలు

అన్ని గనులు, విభాగాల్లో స్వీట్ల పంపిణీ

ఉద్యోగుల సమిష్టి కృషితో సంస్థ మరింత ముందుకు

జీఎం లలిత్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:



తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌కు మైనింగ్ లీజు మంజూరు కావడాన్ని పురస్కరించుకుని సింగరేణి రామగుండం ఆర్జీ-1 ఏరియాలో శనివారం విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. జీడీకే-1 అండ్ 3 ఇంక్లైన్ గనితో పాటు ఏరియాలోని అన్ని గనులు, కార్యాలయాలు, విభాగాల్లో ఉద్యోగులు, అధికారులు, కార్మికులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. జీడీకే-1 అండ్ 3 ఇంక్లైన్ గనిలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమానికి ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ సాధన సింగరేణి సంస్థ భవిష్యత్తుకు కీలక మైలురాయిగా నిలిచిందన్నారు. కొత్త బొగ్గు నిల్వలు సంస్థకు దీర్ఘకాలిక ఉత్పత్తి అవకాశాలను కల్పిస్తాయని, సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం ప్రతి ఉద్యోగి మరింత బాధ్యతతో పనిచేయాలని



పిలుపునిచ్చారు. అనంతరం జీఎం కార్యాలయంతో పాటు జీడీకే-1, 2, 2ఏ, 11 ఇంక్లైన్ గనులు, ఓసీ-5 ప్రాజెక్టు, ఇతర విభాగాల్లో విజయోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పాల్గొన్న ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. తాడిచర్ల-2 బ్లాక్ సాధన సింగరేణి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందనే అభిప్రాయాన్ని ఉద్యోగులు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందేశంతో కూడిన కరపత్రాలను ఉద్యోగులకు పంపిణీ చేశారు. సందేశాన్ని చదివి వినిపిస్తూ తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ మైనింగ్ లీజు సాధనతో సింగరేణి సంస్థకు సుస్థిర భవిష్యత్తు లభించిందని వివరించారు. కొత్త బొగ్గు గనుల సాధన, ఉత్పత్తి వ్యయ నియంత్రణ, సాంకేతిక ఆధునికీకరణ, కార్మిక సంక్షేమం, పునరుత్పాదక ఇంధన రంగంలో విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వేడుకల్లో అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొని ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్ సుజోయ్ మజుందార్, ఎస్‌వో టు జీఎం చంద్రశేఖర్, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, గ్రూప్ ఏజెంట్లు ఎల్. రమేష్, చిలుక శ్రీనివాస్, ఓసీ-5 ప్రాజెక్టు అధికారి రమేష్, పర్సనల్ మేనేజర్ తిరుపతి, సీఎంఓఏఐ ఏరియా ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల శ్రీనివాస్, సీనియర్ ప్రాజెక్టు అధికారి హనుమంతరావు, జీఎం కార్యాలయ ఇన్‌చార్జి రాజు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమాలను అన్ని విభాగాల్లో విజయవంతంగా నిర్వహించారు.

కరీంనగర్ వార్త

బదిలీ సిబ్బందికి ఘనంగా వీడ్కోలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో గత కొంతకాలంగా విధులు నిర్వహించిన ఎస్ఐ టీ. నరేష్, ఏఎస్ఐ రేణుకానందం, మహిళా కానిస్టేబుల్ ప్రవంతి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆదివారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి, ఎస్ఐ లక్ష్మారెడ్డి , స్టేషన్ సిబ్బంది పాల్గొని బదిలీపై వెళ్తున్న అధికారులను శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, బదిలీపై వెళ్తున్న అధికారులు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు అప్పగించిన ప్రతి విధిని సమర్థవంతంగా, అంకితభావంతో నిర్వహించి శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. విధి నిర్వహణలో వారి నిబద్ధత, క్రమశిక్షణ, తోటి సిబ్బందితో కలిసి మెలిసి పనిచేసిన తీరును ప్రశంసిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది వారందరికీ వీడ్కోలు పలికి వారు కొత్త విధి నిర్వహణ ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన సేవా భావంతో ప్రజలకు సేవలందిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ పార్టీ
బీఎల్ఏల నియామకం

ముత్తారం, ప్రభాతవార్త:

నాలుగు పోలింగ్ బూత్‌లకు కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఎ)లు నియమితులయ్యారు. 271వ పోలింగ్ బూత్ బి ఎల్ ఎగా మేదరి శేఖర్ నేతృత్వంలో ధనలక్ష్మి, అనుము సమ్మయ్య, నవీన్, గుడికందుల కుమార్‌లు, 272వ పోలింగ్ బూత్‌కు కుక్కల చందు నేతృత్వంలో రాపెల్లి రామన్న, డా.శంకర్, బుచ్చం రావు, ఆకుల రాములు, 273వ పోలింగ్ బూత్‌కు తూటి రఫీ నేతృత్వంలో కోల విజయ్, డాక్టర్ చారి, బాలసాని రాజ్ కుమార్, అమ్ము రవిలు, 274వ పోలింగ్ బూత్‌కు అనుము గోపి నేతృత్వంలో నూనెటి కృష్ణ, కొండల్ రెడ్డి, అమ్ము వెంకటస్వామి, చల్ల శంకర్‌లను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వారు మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

పేడ కుప్పను తలపిస్తున్న ప్రయాణ ప్రాంగణం

◆అసౌకర్యానికి గురవుతున్న ప్రయాణికులు

ధర్మపురి,ప్రభాతవార్త.

ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ప్రయాణికుల ప్రాంగణంలో పశువులు ప్రతిరోజు రాత్రి వేళలో పడుకోవడంతో ప్రయాణ ప్రాంగణమంతా పేడ కుప్పకు నిలియంగా మారింది. దాంతో ప్రతిరోజు ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ధర్మపురి పట్టణంలో ప్రధాన వీధుల్లో పశువులు సంచరిస్తుండగా రోడ్లపై వెళ్లే ప్రయాణికులకు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పశువులు ప్రతి రోజు రాత్రి వేళలో బస్టాండ్ ప్రాంగణంలో సమూహంగా చేరుతూ, ఉదయం వరకు అక్కడే ఉంటున్నాయి. ఉదయం వేళలో బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులే వాటిని బయటికి పంపించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పశువులు ప్లాట్ ఫారలపై మూత్రం పోయడం, పేడ వేయడంతో ప్రాంగణమంతా దుర్వాసన వస్తుంది. ఉదయం వేళలో బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై పశువులు తిరిగితే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు, పోలీసులు రెండు నెలల క్రితం హెచ్చరికలలు జారీ చేశారు. కానీ అనుకున్న స్థాయిలో చర్యలు లేకపోవడంతో పశువులు యధావిధిగా రోడ్లపై తిరుగుతున్నాయి. రోడ్లపై పశువులలో కొన్నింటిని మాత్రమే పోలీస్ అధికారులు రెండు మార్లు గోశాలకు తరలించారు. తదుపరి చర్యలు లేకపోవడంతో సమస్య అలాగే కొనసాగుతుంది. పశువులను తరలించే విషయంలో మున్సిపల్, పోలీస్ అధికారుల చర్యలు కొరవడంతో యధావిధిగా పశువులు రోడ్లపై తిరుగుతున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి, ఇట్టి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు,స్థానికులు కోరుతున్నారు.





ఊరికి కీడు సోకిందని ఊరంతా ఖాళీ.....

ఊరంతా ఇండ్లకు తాళాలు వేసి ఆరుబయట వంట వార్పు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ఊరికి కీడు సోకిందని భావించిన ఆ గ్రామ ప్రజలు ఆదివారం ఉదయం ఉన్నరత ఖాళీ చేసి ఇండ్లకు తాళాలు వేసి ఆరుబయట వంట వార్పు చేసుకున్నారు. రోజురోజుకు టెక్నాలజీ పెరిగిపోతున్న,వైద్యరంగంలోనూ అనేక మార్పులు వచ్చిన ఈ రోజుల్లో ప్రజలు మూఢనమ్మకాలను నమ్ముతూ నేటికీ ఈ వింత ఆచారాలను పాటిస్తుండడం గమనార్హం. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 13వ 14వ వార్డు పరిధిలోని ఆబాది జమ్మికుంట గ్రామంలో ఆదివారం గ్రామ ప్రజలు ఊరికి కీడు సోకిందని భావించి ఊరంతా ఖాళీ చేసి ఇండ్లకు తాళాలు వేసి ఆరుబయట వంట వార్పు చేసుకున్నారు. కొంతకాలంగా గ్రామంలో పలువురు మరణించడంతో ఊరికి కీడు సోకిందని గ్రామ పెద్దలు భావించారు. దీంతో పెద్ద మనుషులందరూ సమావేశమై ఓ నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయం ప్రకారం ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రామ ప్రజలందరూ ఊరి వదిలిపెట్టి గ్రామ శివారులోకి వెళ్లి వంటలు చేసుకోవాలని తీర్మానించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఊరికి అపశకునం కీడు సోకిందని భావించినప్పుడు ఇలా ఊరు బయట వంటలు చేసుకుని ప్రత్యేక పూజలు చేయడం పాతకాలపు ఆచారమని గ్రామస్తులు చెబుతున్నారు. ఊరి శుద్ధి కోసం ఇలా చేయడం వల్ల కీడు తొలిగిపోతుందని భావించి గతంలోనూ ఇలానే చేశామని గ్రామస్తులు తెలిపారు.



బిజీగిర్ షరీఫ్ దర్గా కమిటీ నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ తౌఫీక్ హుస్సేన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

బిజీగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకేషాప్ అలీ రహమతుల్లాహ్ అలే దర్గా నూతన కమిటీ ఎన్నిక ఆదివారం రోజున స్థానిక గెస్ట్ హౌస్ లో దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ సమక్షంలో జరిగినది.ఈ ఎన్నికలలో మొహమ్మద్ ఆష్ఫలుద్దీన్,మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ పాల్గొన్నారు. మొత్తం 48 కుటుంబాలకు చెందిన దర్గా ముజావర్ల 48ఓట్లను బ్యాలెట్ ద్వారా ఎన్నికల నిర్వహించగా ఇందులో 27 ఓట్లు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్ కు 21 ఓట్లు మొహమ్మద్ ఆష్ఫలోద్దీన్ కు పోలైనవి.6 ఓట్లతో మొహమ్మద్ తౌఫీక్ హుసేన్ గెలుపొందినారని ఎన్నికలు నిర్వహించిన మహమ్మద్ ఇక్బాల్ తెలిపారు.ఈ కమిటీ మూడు సంవత్సరాల



పాటు ఉంటుందని దర్గాకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని,దర్గాను అభివృద్ధి చేయాలని,దర్గాలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ కోరారు.ఈ కార్యక్రమంలో దర్గా ముజావర్లు మొహమ్మద్ అబ్దుల్ కరీం,షా హుసేన్,ఇమ్రాన్ హుస్సేన్,నయీముద్దీన్, సర్వర్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీల అడ్డుకున్న బిజెపి నేత ..

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము లో నీ పోతిరెడ్డి పల్లి ఇసుక రీచ్ కు వెళ్ళే లారీలతో రోడ్డు ధ్వంసమై ప్రమాదాలు జరుగుతున్నాయని ఆది వారం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఉడుత కుమార్ లారీలను అడ్డుకున్నాడు. ఈ లారీల తో పోతిరెడ్డి పల్లి నుండిరెడ్డిపల్లి వరకు రోడ్డు పూర్తిగా ధ్వసంకావడం తో దీనిపై వెళ్లే వాహన దారులు తీవ్ర ఇబ్బందులేదుకొంటున్నారనీ ఆయన అన్నారు. రోడ్డు మరమ్మతులకు ఇసుక లారీల ద్వారా సొమ్ము ప్రభుత్వ ఖాతాలో జమవుతున్న , పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే సంబంధిత జిల్లా అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, లేని యెడల మా పార్టీ ఆధ్వర్యములో ధర్నాకు పూనుకుంటామని ఆయన హెచ్చరించాడు.



కార్మిక సంక్షేమ నిధుల మళ్లింపుపై సమరశంఖం

20న చలో కలెక్టరేట్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ప్రైవేట్ సంస్థలకు దారాదత్తం చేస్తూ, కార్మికుల పొట్టకొడుతున్న ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 20న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం హుజూరాబాద్‌లోని సిఐటియు కార్యాలయంలో జరిగిన కార్మికుల సమావేశంలో వారు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు మాట్లాడుతూ.... భవన నిర్మాణ కార్మికుల కష్టార్జితంతో కూడిన వెల్ఫేర్ బోర్డు నిధులను జీవో నెం. 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అక్రమంగా మళ్లించారని ఆరోపించారు. నిబంధనలను ఉల్లంఘించి రూ. 346 కోట్లను సదరు సంస్థలకు కట్టబెట్టారని మండిపడ్డారు. అలాగే, కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేని సిఎస్సి సంస్థకు రూ. 750 కోట్లను హెల్త్ టెస్టుల పేరుతో ధారాదత్తం చేయడం దారుణమని విమర్శించారు.వెల్ఫేర్ బోర్డు పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడాన్ని వెంటనే నిలిపివేయాలని,సిఎస్సి సంస్థ ద్వారా చేస్తున్న హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 54 వేల క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని, 13 లక్షల మంది కార్మికుల కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలని అన్నారు. పెన్షన్, పిల్లల స్కాలర్‌షిప్‌లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి పెండింగ్ సమస్యలను పరిష్కరించి, కార్మికుల సంక్షేమానికి నిధులను ఖర్చు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సదస్సు అధ్యక్షులు కదిరే రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పళ్ళ తిరుపతి, జభూకం వెంకన్న, చక్రపాణి, జిల్లా సహాయ కార్యదర్శి రాజకుమారి, రేణికుంట సారయ్య తదితరులు పాల్గొన్నారు. 20వ తేదీన జరిగే జిల్లా కేంద్రాల ధర్నాలో కార్మికులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వ మెడలు వంచాలని వారు కోరారు.



ఎస్ఐఆర్ ఫామ్ నింపి బిఎల్ఓ లకు తప్పకుండా అందజేయాలి.....

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)...

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

ఎస్ఐఆర్ ఫామ్ నింపి తప్పకుండా బిఎల్ఓ లకు తిరిగి అందజేయాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎస్ఐఆర్ ఓటర్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బాలికల పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొని మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో 163 నుండి 202 వరకు చాలా బూతులు ఉన్నాయనీ ఓటు లేదని ఎవరు అధైర్యపడొద్దనీ పట్టణంలో ఏదో ఒకచోట ఓటు ఉంటుందనీ తెలిపారు. సీఈఓ తెలంగాణ లాగిన్లో తెలుసుకొని బిఎల్ఓ లను సంప్రదించి మీయొక్క ఎస్ ఐ ఆర్ ఫామ్ తప్పకుండా నింపి ఇవ్వాలని తెలిపారు. బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో కార్యక్రమంలో ఎస్ఐఆర్ ఫామ్ నింపడం తెలియనివారికి చైర్మన్ స్వయంగా ఫామ్ నింపి చూపించారు. ఈ కార్యక్రమంలో,బూరుగుపల్లి రాము,సాయి,ఆర్ఐ గడ్డం శంకర్, బిఎల్ఓ, ఆర్పి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీక్కారణ

వ్యాపార రంగంలో ఆర్థిక అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం.....

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్(దిలీప్)...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

వ్యాపార రంగంలో ఆర్థిక అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు.జమ్మికుంట పట్టణంలో ఇటీవల జరిగిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికలలో గెలుపొందిన వారి ప్రమాణస్వీకార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపొందిన అధ్యక్షులు లెంకలపల్లి శరత్ కుమార్ వారి కమిటీ సభ్యులకు శుభాకాంక్షలకు తెలిపారు. జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్యుల పాత్ర పట్టణ వ్యాపార రంగంలో,ఆర్థిక అభివృద్ధిలో ప్రధానం అని అలాగే పట్టణంలో ఏ కార్యక్రమం చేపట్టిన ముందుండేది ఆర్యవైశ్యులు అని తెలిపారు. మా పాలకవర్గానికి మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని అదేవిధంగా మేము కూడా మీరు ఏ కార్యక్రమం తలపెట్టిన మా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని అన్నారు. మీ కమిటీకి మీ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు ఆ వాసవి మాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చందా రాజు, బచ్చు మాధవి శివశంకర్, బచ్చు భాస్కర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



14న కళాశాలల బంద్ ను విజయవంతం చేయండి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కళాశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 14న మంగళవారం ఏబివిపి తలపెట్టిన కళాశాలల బంద్ ను విజయవంతం చేయాలని ఏబివిపి రాష్ట్ర నాయకులు గోస్కుల అజయ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఎస్సి, ఎస్టీ, బిసి, ఈబిసి విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను అందించాలని అన్నారు. గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని అన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయని కారణంగా 11,000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిరక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందని అన్నారు. రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన మాట తప్పారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెరుగు అభిలాష్, సంయుక్త కార్యదర్శి రామ్ చరణ్, రాజు, ఉపాధ్యక్షులు, సాయి చరణ్, సాత్విక్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న సింగరేణి అధికారుల రిలే

పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ బకాయిల విడుదలకు డిమాండ్

సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి అధికారుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సీఎంఓఏఐ (సింగరేణి అధికారుల సంఘం) ఆధ్వర్యంలో రామగుండం ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 14వ రోజుకు చేరుకున్నాయి. కోల్ ఇండియా అధికారులతో సమానంగా పే అప్‌గ్రేడేషన్ అమలు చేయడం, పెండింగ్‌లో ఉన్న పీఆర్‌పీ బకాయిలను వెంటనే విడుదల చేయడం, అధికారుల న్యాయమైన హక్కులను పరిరక్షించడం తదితర డిమాండ్లతో అధికారులు ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.ఆదివారం జరిగిన రిలే దీక్షల్లో అడిషనల్ మేనేజర్ ఎ. రవి, ఆర్‌అండ్‌డీ విభాగానికి చెందిన కట్ట శ్రీధర్, జీడీకే-11 ఇంక్లైన్ సీనియర్ ప్రాజెక్టు అధికారి రవీందర్, ఆహెచ్-ఆర్జీ-1 సీనియర్ ప్రాజెక్టు అధికారి జె. శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎంఓఏఐ నాయకులు



మాట్లాడుతూ, అధికారుల సమస్యలను ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియా స్థాయిలో వేతన సవరణ అమలు చేయడంతో పాటు పెండింగ్ ఆర్థిక ప్రయోజనాలను వెంటనే చెల్లించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు రిలే నిరాహార దీక్షలు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. అధికారులు, సంఘం ప్రతినిధులు దీక్షా శిబిరంలో పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

నేడు ఐపీఎఫ్ పెద్దపల్లి జిల్లా సదస్సు

క్రిస్టియన్ కాలనీలోని ఇండియా మిషన్ బేతేల్ చర్చిలో నిర్వహణ

దైవజనులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకుల పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త:ఐపీఎఫ్ (ఇండియన్ పాస్టర్స్ ఫెలోషిప్) పెద్దపల్లి జిల్లా సదస్సు ఈ నెల 13న పెద్దపల్లి పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో ఉన్న ఇండియా మిషన్ బేతేల్ చర్చిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సదస్సు జరగనుంది.సదస్సులో హైదరాబాద్ తెలుగు బైబిల్ చర్చికి చెందిన డాక్టర్ శంకర్ బాబు ముఖ్య వక్తగా పాల్గొని ఆధ్యాత్మిక సందేశం అందించనున్నారు. వైద్య సేవలతో పాటు బైబిల్



బోధకుడిగా, రచయితగా, సంఘ కాపరిగా సేవలందిస్తున్న ఆయన ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు.జిల్లాలోని పాస్టర్లు, దైవ సేవకులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం నిర్ణీత సమయంలో ప్రారంభమై, నిర్ణీత సమయంలోనే ముగుస్తుందని, అందరూ సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం పాల్గొనేవారికి ప్రేమ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ మేరకు ఐపీఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పాస్టర్ ఎం. మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి. డిలైట్ సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు.

జూలై 19న అరుణోదయ నాగన్న సంతాప సభ

ఎన్‌టీపీసీలో నిర్వహణకు ఏర్పాట్లు

ప్రజలు, కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రజా సాంస్కృతిక ఉద్యమంలో విశిష్ట సేవలు అందించిన అరుణోదయ నాగన్న స్మారకార్థం ఈ నెల 19న ఎన్‌టీపీసీలో సంతాప సభ నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ప్రకటించింది. ఎన్‌టీపీసీ ఐఎఫ్‌టీయూ కార్యాలయం ఎదుట జరిగే ఈ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం కరపత్రాన్ని విడుదల చేసింది.ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షుడు బతుకుల రాజన్న మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా రాజారం గ్రామానికి చెందిన పరకాల నాగన్న

ఘనంగా జిల్లా అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు

రాష్ట్రస్థాయికి అవకాశం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఆదివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరై ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. గట్టయ్య మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతిభావంతులైన అథ్లెట్లను గుర్తించి రాష్ట్రస్థాయికి తీర్చిదిద్దడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.అండర్14, అండర్16, అండర్18, అండర్ 20 బాలబాలికలతో పాటు పురుషులు, మహిళల విభాగాల్లో పోటీలు నిర్వహించారు. 600 మీటర్లు, 800 మీటర్లు, 1000 మీటర్లు, 1500 మీటర్లు, 2 కిలోమీటర్లు, 3 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్ల పరుగులతో పాటు ట్రయాథ్లాన్ (ఏ, బీ, సీ) విభాగాల్లో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు.పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 18న మెదక్ జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రస్థాయిలోనూ విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్, విష్ణువు, ఇక్బాల్, సత్యం, రాజు, రాజేష్, వెంకటేష్, అజ్జు, శిరీష, నాగరాజు, సురేందర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.



పెద్దపల్లి వార్త



విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటం

ఎస్ఎఫ్ఐ సుల్తానాబాద్ నూతన మండల కమిటీ ఎన్నిక

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ప్రభుత్వ విద్యను పరిరక్షిస్తూ విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సుల్తానాబాద్ మండల కమిటీ సమావేశం గౌతమ్ సాహూ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లాల ప్రశాంత్ నూతన మండల కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిరక్ష్యం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరిచే చర్యలు ఆందోళనకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో విద్యార్థులను దోపిడీ చేస్తున్నాయని ఆరోపిస్తూ, ఫీజుల నియంత్రణకు కఠినమైన చట్టం తీసుకురావాలని కోరారు. విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అన్ని విద్యాసంస్థలకు విస్తరించాలని సూచించారు. పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు, తాగునీరు, మరుగుదొడ్లు, ఇంటర్నెట్ వంటి మౌలిక వసతులు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని, తెలంగాణలో అమలు చేయకుండా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఎస్ఎఫ్ఐ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడిగా గౌతమ్ సాహూ, కార్యదర్శిగా గోలి శివ నేత, ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి రాజు, సహాయ కార్యదర్శిగా పోలు దాసరి అజయ్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా నాగరాజు, రేహాన్, అనిల్, రాహుల్, అరవింద్, నిఖిల్, కిషోర్, రమణ, వంశీ, రాజ్‌కుమార్లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన బాధ్యులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని, విద్యా హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు రోహిత్, ప్రవీణ్, అరవింద్, మణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

కన్నేపల్లి పంప్‌హౌస్ మోటార్లు వెంటనే ఆన్ చేయాలి

బీఆర్ఎస్ మండల కన్వీనర్ మైలారం నారాయణ డిమాండ్



సుల్తానాబాద్, ప్రభాతవార్త: కన్నేపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస్ మోటార్లను వెంటనే ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ మైలారం నారాయణ డిమాండ్ చేశారు. గోదావరిలో తగినంత నీటి ప్రవాహం ఉన్నప్పటికీ మోటార్లు ప్రారంభించకపోవడం వల్ల నారుమడులు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జోక్యం చేసుకుని మోటార్లను వెంటనే ఆన్ చేయించి కాల్వలకు నీరు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

వైభవోపేతంగా పెద్దమ్మ తల్లి బోనాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణంలో తెలుగువాడలోని పెద్దమ్మ తల్లి బోనాలు ఆదివారం వైభవోపేతంగా జరిగాయి. జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొల్లిపాక నరసయ్య, కౌన్సిలర్ కొలిపాక సంపత్, మాజీ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్‌తో పాటు 33వ వార్డు సంధ్య సంతోష్, 35వ వార్డు దేవానంద్ రమాదేవితోపాటు వివిధ పార్టీల నాయకులు కుల సంఘ నాయకులు భారీ ఎత్తున పాల్గొని పెద్దమ్మ తల్లి బోనాలు సమర్పించారు. అనంతరం సాయంత్రం పట్టణంలోని మహిళలు ఊరేగింపుగా బోనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు కల్పించారు.



కేంద్రీయ విద్యాలయం మరో 5 ఎకరాల భూమి కేటాయించాలి

ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగం

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గొప్పలు చెప్పుకోవడం మానివేయాలి

నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కేంద్రీయ విద్యా లయానికి 5 ఎకరాలు కాకుండా మరో 5 ఎకరాలు కేటాయించాలని నిజాంబాద్ అరవింద్ ప్రభుత్వాన్ని కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని నిజాంబాద్ రోడ్డు ఓ ఫంక్షన్ హాల్ ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు తో ఈ ప్రాంత కేంద్ర రాష్ట్ర ఉద్యోగుల పిల్లలతో పాటు ఈ ప్రాంత ప్రజల పిల్లలు కూడా కేంద్రీయ విద్యాలయంలో చదువుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో అనేక పాఠశాలలో ప్రారంభించామని నేడు జగిత్యాల నియోజకవర్గం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ రామంతపూర్ మాటలతో ప్రజలను మభ్య పెట్టవద్దని పేర్కొన్నారు సీఎం రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థ పట్టిస్తున్నాడని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయానికి మరో 5 ఎకరం కేటాయిస్తే విద్యార్థులకు అన్ని విధాల అనుకూలంగా ఉంటదని క్రీడలతో పాటు చదువుకోవడానికి ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు నియోజకవర్గం ఇన్చార్జి భోగ శ్రావణి ప్రవీణ్ శ్రీనివాస్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

పావని కంటి ఆసుపత్రి,రోటరీ క్లబ్ సౌజన్యంతో ఉచిత వైద్య సేవలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల నియోజకవర్గ,పరిసర ప్రాంతాలకు చెందిన 12 మంది నిరుపేదలకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు.జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల సంయుక్త సౌజన్యంతో ఈ ఉచిత వైద్య సేవలు అందజేశారు.శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచితంగా మందులు,కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ,పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముందుకు వచ్చిన పావని కంటి ఆసుపత్రి యాజమాన్యానికి,రోటరీ క్లబ్,ఆపి సంస్థ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సేవా కార్యక్రమంలో డా. విజయ్,ఆసుపత్రి సిబ్బంది,స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తురాలు పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

మల్యాల/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం కు దర్శనానికి వచ్చిన లింగంపేట గ్రామానికి చెందిన పుష్ప అనే భక్తురాలు దైవదర్శనం అనంతరం తన సెల్ ఫోన్ ఎక్కడో మర్చిపోగా స్థానిక అవుట్ పోస్ట్ పోలీసులకు సమాచారం అందించడంతో, ఆలయ పరిసరాల్లో పోగొట్టుకున్న అట్టి రెడ్ మీ సెల్ ఫోన్ ను భక్తురాలకి అందజేసినట్లు ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ తెలిపారు,

రైతులపై అదనపు ఆర్థిక భారం మోపడం తక్షణమే నిలిపివేయాలి..

రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి రాము

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



వ్యవసాయ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో, సులభంగా అందించాల్సిన ప్రభుత్వం, ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్‌ను తప్పనిసరి చేసి, మీ సేవ కేంద్రాల్లో బుకింగ్ కోసం రైతుల నుంచి అదనంగా రూ.10 వసూలు చేయించడం అత్యంత దుర్మార్గమైన, రైతు వ్యతిరేక చర్య అని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్వారి రాము ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే ఎరువులు, విత్తనాలు, కూలీల ఖర్చులతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులపై ఇప్పుడు యూరియా బుకింగ్ పేరుతో మరో ఆర్థిక భారం మోపడం సిగ్గుచేటన్నారు. యూరియా కొనుగోలు చేయడానికి కూడా రైతులు మీ సేవ కేంద్రాలకు వెళ్లి బుకింగ్ చేయించుకోవాల్సిన పరిస్థితి తీసుకురావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మీ సేవ కేంద్రాలకు వెళ్లేందుకు రైతులు సమయం, ప్రయాణ ఖర్చు భరించాల్సి వస్తోందని, అదనంగా బుకింగ్ కోసం రూ.10 చెల్లించాల్సి రావడం రైతులపై అనవసరమైన భారం అని పేర్కొన్నారు. సర్వర్ సమస్యలు, సాంకేతిక లోపాలు, పొడవైన క్యూలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతికత పేరుతో రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పడం కాకుండా, సహకార సంఘాలు, పీఏసీఎస్‌లు మరియు గుర్తింపు పొందిన ఎరువుల విక్రయ కేంద్రాల ద్వారా నేరుగా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, మీ సేవ కేంద్రాల్లో బుకింగ్‌ను తప్పనిసరి చేయడం, దానికి రైతుల నుంచి రుసుము వసూలు చేయడం నిలిపివేయాలని, రైతులకు సహకార సంఘాలు, పీఏసీఎస్‌లు, గుర్తింపు పొందిన ఎరువుల విక్రయ కేంద్రాల ద్వారా నేరుగా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. అన్ని ఎరువుల కేంద్రాల్లో తగినంత యూరియా నిల్వలు ఉంచి కొరత లేకుండా చూడాలని, రైతులపై అనవసరమైన ఆన్‌లైన్ నిబంధనలు, అదనపు ఆర్థిక భారాలను వెంటనే తొలగించాలని రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ రైతు వ్యతిరేక విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెల్వారి రాము ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వర్షాలు కురవాలని.....కప్ప తల్లితో గ్రామస్థుల ఊరేగింపు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము రామకృష్ణాపూర్ గ్రామం లో ఆదివారం వర్షాలు కురవాలని గ్రామస్థులు కప్పతల్లి ఊరేగింపు నిర్వహించారు.ప్రస్తుతం వర్షాభావ పరిస్థులు నెలకొనడంతో మొలసిన పత్తి మొక్కలు వర్షాలు లేకపోవడంతో వాడిపోతున్నాయి.మరో పక్క వరి నార్లు పెరిగి నాట్లు వేస్తున్న ఈ సమయములో బావుల్లో, బోర్లలో నీటి మట్టం రోజు రోజుకు పడివడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.దేవుడే దిక్కని భావిస్తున్న రామకృష్ణ పూర్ గ్రామస్థులు వారి గ్రామములోని ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసి,అనంతరం డప్పు చప్పుళ్ళతో ఆటలాడుతూ ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూడపాక శ్రీవేణి రాజు,ఉప సర్పంచ్ మహిపాల్ రెడ్డి తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి,ప్రభాతవార్త: రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు పెరుగుతున్నాయని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన పలువురు కొండగట్టు ఉత్సవ ఆలయ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆర్నకొండ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు పిట్టల మనోహర్, తమ్మడి సంతోష్, తమ్మడి కరుణాకర్, సాధ కనకయ్య తో పాటు 30 మంది యువకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం తిరుపతి, గుర్రం రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నక్క అనిల్

మల్యాల/ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ లో ప్రధాన కార్యదర్శి గా మల్యాల మండ్రల బల్వంతాపూర్ గ్రామానికి చెందిన నక్క అనిల్ కు స్థానం కల్పించారు, ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతోజిల్లా కాంగ్రెస్ కమిటీలో అనిల్ కు ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించినట్లు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు, ఈ సందర్భంగా అనిల్ ను అభినందించారు,ఇదిలా ఉండగా, పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని నూతనంగా నియమించబడిన నక్క అనిల్ తెలిపారు , అంతేకాకుండా తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,కాగా, నక్క అనిల్ నియామకం పట్ల మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు,

శ్రీ సాయి ఇండస్ట్రీస్‌ను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ అర్బన్ ప్రభాతవార్త





వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి ఇండస్ట్రీస్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీస్ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆది శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి సంస్థను ప్రారంభించారు. అనంతరం పరిశ్రమలోని వివిధ విభాగాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కొత్త పరిశ్రమల స్థాపన వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. పారిశ్రామిక రంగ అభివృద్ధితో పాటు ప్రాంత ఆర్థిక ప్రగతికి కూడా ఇటువంటి పరిశ్రమలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తూ పరిశ్రమల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.

సింగరేణి సంస్థ లాభాలు తెలిపేది ఎప్పుడు

సింగరేణిలో లాభాల లెక్క ప్రకటనపై జాప్యం
కోల్ ఇండియాలో ప్రకటించినా సింగరేణిలో
ఆలస్యంపై కార్మికుల పెదవి విరుపు

రామగిరి ప్రభాతవార్త



సింగరేణి సంస్థను బి ఐ ఎఫ్ ఆర్ నుండి కార్మికులు చిత్తశుద్ధితో పనిచేస్తూ సంస్థను నష్టాల భారీ నుండి లాభాలలోకి తీసుకురావడం జరిగింది. ఒక ప్రభుత్వ రంగ సంస్థను నష్టాలలోకి నుండి లాభాలలోకి తీసుకువచ్చిన ఘనత సింగరేణి కార్మికులకే దక్కింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కానీ ఇప్పటికి సంస్థ లాభాలు ప్రకటించకపోవడంతో కార్మికులు అయోమయంలో ఉన్నారు. కోల్ ఇండియాలో ప్రకటించినా.. సింగరేణిలో ప్రతిసారి ఆలస్యమేబి ఐ ఎఫ్ ఆర్ ను నుండి బయటపడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట జారిన మేరకు 10 శాతం వాటాతో ఈ వాటా పంపిణీ కార్యక్రమం మొదలైంది అప్పటినుండి ఇప్పటివరకు గత 15 సంవత్సరాలుగా కార్మికులు తమకు అనుకూలతలు ఉన్న లేకపోయినా కష్టపడుతూ సంస్థను లాభాల్లోకి తీసుకు వెళ్తూ కష్టార్జితానికి ఎంతో కొంత ప్రభుత్వాలు ఇచ్చిన మేరకు వాట్ హాప్ తీసుకుంటూ ఆనందపడుతున్నారు. కానీ గత ఆర్థిక సంవత్సరం ముగిసి మూడు నెలలు దాటిన ఇప్పటికీ లాభాల వాటా ప్రకటించకపోవడంతో కార్మికులు లాభాలు సంస్థకు ఉన్నట్టా లేనట్టా అని వాబోతున్నారు. కోల్ ఇండియాలో ఇప్పటికే సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించినా సింగరేణిలో ప్రకటించడానికి ఆలస్యం కావడం పట్ల కార్మికుల గుర్రుగా ఉన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం సమయంలో లాభాలను ప్రకటిస్తే తమ ఖర్చులకు అనుగుణంగా ఉంటుందన్న కార్మికులకు ప్రభుత్వాలు మారిన లాభాల ప్రకటన మారకపోవడంతో కార్మికులు నిరాశకు గురవుతున్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసి 3 నెలలైనా ఊసులేని లాభాల వాఆర్థిక సంవత్సరం మార్చి తోనే ముగిసిన మార్చి లెక్కలన్నీ ఏప్రిల్ లో చేసుకోవడం పరిపాటిగా ఉంటుంది. కానీ గత ఆర్థిక సంవత్సరం ముగిసి మూడు నెలలైనా ఇప్పటికే లాభాల వాటా ప్రకటించకపోవడంతో కార్మికులు అయోమయానికి గురవుతున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు నిల్వలను ఎక్కువగా చూపించారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సంస్థకు లాభాలు ఉంటాయా లేవా అని అయోమయానికి గురవుతున్న నేపథ్యంలో సంస్థ లాభాలు ప్రకటన ఆలస్యం అవుతుండంతో ఈ వాదనకు బలం చేకూర్చున్నట్టు అవుతుందని పలువురు కార్మికులు వాపోతున్నారు. సంస్థ ఎంత ఆడిట్ నిర్వహించిన లాభాల ప్రకటనకు ఇంత ఆలస్యం ఏమిటని ఏ రోజు బొగ్గు ఆ రోజు ఎంత ఉత్పత్తి రవాణా అవుతుందో చెప్పే లేటెస్ట్ టెక్నాలజీ ఎస్ ఏ పి వాడుతున్న లాభాల ప్రకటనకు ఆలస్యం ఎందుకు ఉన్నాయి కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

సంస్థ ఆర్థిక ప్రగతిపై కార్మికుల అనుమానాలు

గతంలో సంస్థకు వచ్చిన లాభాలను తెలియజేస్తూ కరపత్రం విడుదల చేసేవారని రాను రాను ఆనవాయితీ పోయిందని పలువురు గుసగుసలాడుకుంటున్నారు ఒకవైపు ప్రతిపక్ష యూనియన్ లో సంస్థ బకాయిలు పెరిగిపోతున్నాయని విమర్శిస్తున్న సంస్థ మాత్రం బకాయిల పెరుగుదలపై ఏ మాత్రం స్పందించడం లేదని రాష్ట్రంలోని వివిధ పార్టీలు తమ గొప్పలకు సంస్థలు పర్యటిస్తున్నారే తప్ప సంస్థ బకాయిలు ఇప్పించడంపై ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం ఏమిటని కార్మికులు గుర్రుగా ఉన్నారు. ఇప్పటికే యాజమాన్యం మల్టీ డిపార్ట్మెంటల్ మీటింగ్ ద్వారా సంస్థకు వేతనాలపై ఎక్కువ ఖర్చు అవుతుందని కార్మికులు కష్టపడాలని చెబుతూన్నారే తప్ప సంస్థకు బకాయిలు పెరిగిపోవడానికి కారణమేవరని ఎవరి నుండి బకాయిలు ఎంత మేర ఉన్నాయో కార్మికులకు ఎందుకు చెప్పడం లేదని గుసగుసలాడుతున్నారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘం గా గెలిచిన తర్వాత సంస్థకు గత రెండు సంవత్సరాలలో దాదాపు 6000 కోట్ల వరకు అభివృద్ధి కోసం పక్కకు పెట్టిన కార్మికులకు టూల్స్ ఎందుకు నష్టె చేయలేని స్థితికి చేరారో చెప్పాలని గెలిచిన సంఘాలను ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

సంస్థ ఆర్థిక పరిస్థితిని శ్వేత పత్రం ద్వారా తెలియజేయాలి

ఆర్ జి త్రీ ఏరియా సిఐటియు కార్యదర్శి దొమ్మటి కొమురయ్య సంస్థకు వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించాలని దానితోపాటే గత రెండు సంవత్సరాలలో లాభాల నుండి పక్కకు పెట్టిన దాదాపు 6000 కోట్లతో సంస్థను ఎంత మేర అభివృద్ధి పథంలో నడిపారో తెలియజేయాలని మరియు బకాయిలు ఏఏ సంస్థ నుండి ఎంతవరకు పెండింగ్ లో ఉన్నాయో కార్మికులకు తెలియజేస్తూ శ్వేతపత్రం ద్వారా తెలియజేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాము.

భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యరాలు లేకుండా దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి క్షేత్ర స్థాయిలో ఆలయంలోని పలు విభాగాలను స్వయంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా ఆలయ ప్రాంగణంలోని టెంకాయలు కొట్టే ప్రాంతాన్ని పరిశీలించి, అక్కడ భక్తుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారా అనే విషయం ఆరా తీశారు. అనంతరం ఆలయ మైక్ ద్వారా ప్రత్యేక ప్రకటన చేయిస్తూ, టెంకాయలు కొట్టేందుకు, ఇతర సేవల పేరుతో ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తూ వెంటనే అక్కడ విధుల్లో ఉన్న అధికారులకు, లేదా దేవస్థానం కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. కోడె మొక్కులు చెల్లించే భక్తులకు టెండర్‌దారులు విక్రయిస్తున్న పచ్చిగడ్డి, అరటి పండ్ల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. వాటి నాణ్యతను నిర్ధారించేందుకు అక్కడే పరిశీలించి, భక్తులకు నాణ్యమైన వస్తువులే అందించాలని టెండర్‌దారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం దీపారాధన చేసే ప్రాంతాన్ని సందర్శించిన ఈవో భక్తులు వెలిగించే దీపాల కోసం సహజమైన నెయ్యిని మాత్రమే వినియోగించేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం క్యూలైన్లు, భక్తులు సేవల కోసం టికెట్లు పొందుతున్న విధానం, మొక్కల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఈవో వెంట ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ పరిశీలకులు వంశీ మోహన్, ఇతర ఆలయ అధికారులు, ఉద్యోగులున్నారు.



వేములవాడ వార్త



టీజీబి మేనేజర్ విజయ్‌కి ఉత్తమ అవార్డు
అభినందనలు తెలిపిన మండల ప్రజలు

చందుర్తి / ప్రభాతవా



చందుర్తి మండల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గుడిసె విజయ్ ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడంతో హైదరాబాదులో తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌ల ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ఫంక్షన్ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ ప్రతాఎరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 949శాఖల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఖాతాదారులకు ఉత్తమ సేవలు రైతులకు దీర్ఘకాలిక,స్వరూపకాలిక రుణ సౌకర్యాలతో రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంకుతో విజయ్ అవార్డు సొంతం చేసుకున్నారు. అవార్డును అందుకున్నమేనేజర్ విజయ్ ని మండల ప్రజలు, ఖాతాదారులు అభినందించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ విజయ్ మాట్లాడుతూ చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంకును అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తానని ఇందుకు ఖాతాదారుల ప్రోత్సాహం మరింత అవసరమన్నారు, బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని, బ్యాంకులో డిపాజిట్లను కూడా పెంచాలన్నారు, తద్వారా బ్యాంకు అన్ని రంగాల్లో ముందు ఉంటున్నారు.

అనంతపల్లెలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

చందుర్తి ప్రభాతవార్త

చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్ ను ఆదివారం



గ్రామ సర్పంచి చిలుక బాబు ప్రారంభించారు. గ్రామస్తులు వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం, స్థల సేకరణ కోసం భారీగా నిధులు సమీకరించారు, ఇట్టి నిధులతో గ్రామంలో శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు, వాటర్ ప్లాంట్ నిర్మాణానికి విరాళాలు అందజేసిన వారిని గ్రామస్తులు అభినందించారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సలేంద్ర సుజాత వార్డు సభ్యులు స్వర్గం కిరణ్, కళ్యాణ్, ప్రవీణ్, సతీష్, లక్ష్మీ మ్మ, లహరి గ్రామస్తులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న రాజన్న ఆలయ ఉద్యోగులకు ఘన వీడ్కోలు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో గత రెండేళ్లుగా విధులు నిర్వహిస్తున్న బదిలీ ఉద్యోగులకు ఆదివారం ఘనం వీడ్కోలు పలికారు. యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నుంచి బదిలీపై వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చిన మొత్తం 14 మంది ఉద్యోగులను, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆలయ ఈవో ఎల్.రమాదేవి అధికారికంగా రిలీవ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీ భీమేశ్వర సదన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈవో రమాదేవి ఉద్యోగులందరికీ స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేసి, సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ వేములవాడ దేవస్థానంలో గత రెండేళ్లుగా ఉద్యోగులు అంకిత భావంతో అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఈవో నవీన్ కుమార్,ఈఈ రాజేష్, ఆలయ అర్చకులు, వేద పండితులు, దేవస్థానం అధికారులు, ఉద్యోగులు పాల్గొని బదిలీ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.



ఓటు హక్కుతోనే మనం గౌరవించ బడుతున్నం

ఒక్క ఓటు మిస్ కాకుండా చూసే బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులదే

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త:



దేశంలో ఈనాడు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు గౌరవించ బడుతున్నారంటే అందుకు ఓటుహక్కు కారణమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఓటరు నమోదు ఎస్ఐఆర్ కార్యక్రమంలో బాగంగా ఆదివారం మంథని మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ కార్యక్రమం నియోజకవర్గంలో నత్తనడకనే సాగుతుందని, అధికారుల లెక్కల ప్రకారం కేవలం 25నుంచి 30శాతం వరకే ఫాంలు నింపినట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యంగా బలహీనవర్గాల ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓటు లేకపోతే మన వాడకు వచ్చే వారు ఉండరని, మన ముఖాలు చూసేవారు ఉండరనేది గమనించాలన్నారు. ఆనాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ముందుచూపుతో దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు ఉండాలని కొట్లాడినట్లు, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నెహ్రూ, గాంధీలు డబ్బులు, ఆస్తులు, చదువు, ఇన్‌కం టాక్స్ కట్టే వాళ్లకు మాత్రమే ఓటు ఉండాలంటే ఇంకా వందేళ్ల అయినా మా వర్గాలకు ఆపరిస్థితి ఉండదని, అందుకే దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు ఉండాలని మన ఆ హక్కు సాధించి మనకుకల్పించారని ఆయన వివరించారు. ఓటు హక్కు ఉంది కనుకనే ఈనాడు మన దళితవాడకు పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని ఆయన అన్నారు. బీఎల్ఓలు, బీఎల్ఏలు సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని, దేశంలో అణగారిన వర్గాలు ఇంకా ఆకలితో ఉండటానికి కారణమైన పాలకులకు మేం కనబడాలంటే మాకు ఓటు ఉండాలనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. తెలంగాణ ప్రజల పార్టీ అయిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటూ ఒక్క ఓటు మిస్ కాకుండా నమోదు చేసే బాధ్యత తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు.

ఓటర్ నమోదు వివరాలను పారదర్శకంగా వేగవంతంగా నమోదు చేయాలి

ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన మంథని ఆర్డీవో సురేష్

రామగిరి ప్రభాతవార్త



ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతంగా పారదర్శకంగా పూర్తి జాగ్రత్తగా నమోదు చేయాలని మంథని ఆర్డీవో కాసా బోయిన సురేష్ అన్నారు. ఆదివారం, రామగిరి మండలం పన్నూరు గ్రామంలో అలాగే కమాన్పూర్ మండలం జూలపల్లి లో గ్రామాలలో జరుగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్, సర్, ఓటర్ లిస్ట్ కౌంటర్లను మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివరాలను లాగిన్ ద్వారా మొబైల్ నెంబర్ లేదా ఎపిక్ నెంబర్ తో లాగిన్ చేసుకొని 2002 ఓటరు జాబితాలో ఉన్నట్లయితే నియోజకవర్గం పార్ట్ నంబరు సీరియల్ నంబరు వివరాలను నమోదు చేయాలని పేర్కొన్నారు. సర్ ఆప్షన్ ద్వారా తల్లిదండ్రుల లేదా అర్హత కలిగిన సమీప బంధువుల సర్ వివరాలను వెతికి నమోదు చేసుకోవాలని అన్నారు. మీ వ్యక్తిగత వివరాలు కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా, మొబైల్ నెంబర్ మొదలైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. అవసరమైన పత్రాలను తప్పకుండా అప్లోడ్ చేయాలని సమర్పించిన తర్వాతే డౌన్లోడ్ చేసుకొని స్క్రీన్ షాట్ తీసుకొని భద్రపరచుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటర్ వివరాలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నమోదు చేయాలని ఫోటో జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల్లో నిరక్ష్యానికి తావు లేకుండా అధికారులు సిబ్బంది సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట కమాన్ పూర్ తహసిల్దార్ ముస్కాల వాసంతి, రామగిరి డిప్యూటీ తాసిల్దార్ యజ్ఞం పట్ల మానస, జిపిఓ వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయికుమార్, ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్, బి ఎల్ ఓలు స్వప్న, లావణ్య, వివో ఏ ప్రేమలత, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

ఐదు దశాబ్దాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ముత్తారం, ప్రభాతవార్త:



ఐదు దశాబ్దాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ముత్తారంలో ఘనంగా జరిగింది. ఆదివారం మంథని ప్రభుత్వ పాఠశాలలో 1974 బ్యాచ్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ముత్తారం మండల కేంద్రంలో ఆత్మీయంగా కలుసుకున్నారు. దాదాపు 52 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత ఒకేచోట సమావేశం కావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనాటి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను, సహచరులతో గడిపిన అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన తామంతా పరస్పరం కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుని ఆత్మీయంగా ముచ్చటించారు. ఇలా సమ్మేళనాలు పాత స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తాయని, అందుకే ప్రతి ఏడాది ఇదే తరహాలో సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పనకంటి చంద్రశేఖర్ దంపతులు, ధనుంజయ్ దంపతులు, రాధాకిషన్ దంపతులు, ప్రకాశరావు దంపతులు, ఐలి లింగమూర్తి, కొమ్ము నర్సయ్య దంపతులు, శ్రీహరి, తాటిపల్లి రాజన్న దంపతులు, దేవేందర్ దంపతులు, గంగా రాధాకిషన్, అశోక్ వరహాల దంపతులు, సూర్యప్రకాశ్, కటిక శంకర్, మధుసూదన్, బోయిన్ రవీందర్, గట్టు సత్యనారాయణ దంపతులు, అశోక్ రావు, రాజేందర్ పాల్గొన్నారు.

14వ రోజుకు చేరిన సింగరేణి అధికారుల నిరాహార దీక్షలు

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదు

సిఎంఓఏ ఐ అధ్యక్షులు కోల శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదని సిఎంఓ ఏ ఐ అధ్యక్షుడు కోలా శ్రీనివాస్, సెక్రటరీ ఎస్ శ్రీనివాస్ అన్నారు. రామగుండం ఆర్జీ3 ఏపీఏ, జిఎం కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 14వ రోజుకు చేరగా ఏపీఏ జిఎం కొలిపాక నాగేశ్వరరావు సిఎంఓ ఏఐ అధికారులకు మాలలు వేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులకు అమలు చేయవలసిన పే ఆప్షడేషన్ ను పిఆర్పి బకాయలను మరియు ఇతర న్యాయమైన డిమాండ్ వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ దీక్ష శిబిరంలో పాల్గొన్న అధికారులుజింగిటి రాజశేఖర్ ,తుమ్మల జనార్ధన్, వి.సమత్ కుమార్,దానం దేవేందర్ భూక్యా వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మంథని వార్త



రైతు భరోసాతో
రైతుల్లో ఆనందం

-పెట్టుబడి సాయంతో జోరు అందుకున్న వ్యవసాయ పనులు

-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం

-జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ సురేందర్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:



రాష్ట్రంలో రైతుల పక్షాన పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం చెప్పిన విధంగా రైతులకు ఖరీఫ్ సీజన్లో పెట్టుబడి సాయం రైతు భరోసా రూపం లో అందించిందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ పెద్దపల్లి జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన ప్రభాతవార్త తో మాట్లాడారు. ఖరీఫ్ సీజన్లో పెట్టుబడి సాయం కింద పది ఎకరాల లోపు ఉన్న వ్యవసాయదారులు అందరికీ ఎకరాకు రూ. 6 వేలు పెట్టుబడి సాయం ప్రభుత్వ అందించిందన్నారు. సకాలంలో పెట్టుబడి సాయం రావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయిపోయారని వ్యవసాయ పనులకు విత్తనాలు కొనుగోలు, ఎరువులు కొనుగోలు, మొదలైన వాటికి రైతులు అప్పులు చేయకుండా ప్రభుత్వమే పెట్టుబడి సాయం అందించడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. పెట్టుబడి సాయం అందిన వెంటనే రైతులు విత్తనాలు కొనుగోలు చేసి దుక్కులు దున్ని భూమిని చదును చేసుకుంటున్నారని . ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారాలు చేస్తూ రైతులను ఇబ్బంది పెడుతుందని అన్నారు. ప్రస్తుతం వాతావరణంలో మార్పుల నేపథ్యంలో వర్షాలు సకాలంలో పడక పోవడంతో కొంత మేరకు రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు . రైతులకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను చూస్తుందని వర్షాలు సైతం కురుస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని రైతాంగం పూర్తిస్థాయిలో పత్తి, వరి పంటలు వేయటమే కాకుండా ప్రత్యామ్నాయంగా ఆరు తడి పంటలు వేసుకుంటే అధిక లాభాలు వస్తాయని దీనిపైన వ్యవసాయ అధికారులు కూడా రైతులకు అవగాహన కలిగించే విధంగా దృష్టి సారించాలని ఆయన సూచించారు. రైతు భరోసా నిధులను సకాలంలో రైతులకు అందించడంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చొరవ చూపారని ఆయన అన్నారు.

పేద కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో

బియ్యం నిత్యవసర సరుకులు అందజేత

రామగిరి ప్రభాతవార్త



సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు.కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పోస్ట్ ఆఫిస్ వీధిలో నివసించే వడాల అమ్మాయి అనారోగ్యంతో ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి పటేల్ ఆదివారం బాధిత కుటుంబానికి ఫౌండేషన్ సభ్యుల ద్వారా 25కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, కావేటి గోపాల కిషన్ సార్, సభ్యులు దండె తిరుపతి, మరియు శ్రీకృష్ణ పరమాత్మ భక్తులు భూంపెల్లి శివరామకృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా పదవుల్లో గొల్లపల్లికి పెద్దపీట

గొల్లపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ పదవుల నియామకంలో గొల్ల పల్లి మండలానికి విశేష ప్రాధా న్యం దక్కింది. మండల కేంద్రానికి చెందిన ముగ్గురు నాయకులకు జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సమర్థవంతంగా పనిచేసిన ముస్కు నిశాంత్ రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించగా, మండల కేంద్రానికి చెందిన తడగొండ విజయ్, చిర్ర దిలీప్‌లను జిల్లా కార్యదర్శులుగా నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా పదవులకు నియమితులైన నాయకులు ఆదివారం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.గొల్లపల్లి మండలానికి జిల్లా కమిటీలో లభించిన ఈ ప్రాధాన్యం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులకు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాములు గౌడ్, కృష్ణ హరి

పెగడపల్లి:ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని నంచర్ల గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, బతిక పెళ్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏలగొండ కృష్ణహరిని నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా నియామకమైన సందర్భంగా సందర్భంగా రాములు గౌడ్, కృష్ణ హరి మాట్లాడుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ కి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాజంగి నందయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. తమపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అంకిత భావంతో పనిచేస్తామ న్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అలాగే తమ నియామకానికి సహకరించి అభినందనలు తెలిపిన పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

వర్షాలు కురవాలని కప్పతల్లి ఊరేగింపు

పెగడపల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు మంచి పంటలు పండాలని ఆకాంక్షిస్తూ అయ్యవారిపల్లి హిందూ యువశక్తి యూత్, గ్రామ రైతుల ఆధ్వర్యంలో సంప్రదాయ కప్పతల్లి ఊరేగింపును నిర్వహించారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కప్పతల్లిని ఊరేగించి, అనంతరం మంచి వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అరుణోదయ నాగన్న ఆశయాలను కొనసాగిద్దాం

మహబూబాబాద్ టౌన్,జూలై12,ప్రభాతవార్త:

ప్రజా కళాకారుడు, అరుణోదయ నాగన్న ఆశయాలను కొనసాగిద్దామని హరితమిత్ర అవార్డు గ్రహిత దైద వెంకన్న అన్నారు. మున్సిపాలిటి పరిధిలోని ముదిరాజ్ భవన్‌లో సంతాపసభలో నాగన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ అరుణోదయ నాగన్న తన పాటలు, కళారూపాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపి సమాజ మార్పుకు విశేష కృషిచేశారని కొనియాడారు. నాగన్న భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన పాడిన విప్లవ గీతాలు, ప్రజా చైతన్య సందేశాలు, సమాజ మార్పు కోసం ఆయన చూపిన మార్గం ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. నాగన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈ సంతాపసభలో కొమిరె వెంకన్న, గోవర్ధన్, గౌని ఐలయ్య, హలావత్ లింగ్యా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాలింగార్చన

ధర్మపురి,ప్రభాతవార్త



మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం సాయంత్రం స్వామివారికి మహాలింగార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు, వేద పండితులు స్వామివారికి రుద్ర నమక చమకం, మన్య సూక్తం, లక్ష్మీ సూక్తం, పురుషతుర్థంతో పూజలు నిర్వహించి మహాలింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హారతి మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ అలువాల శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నృసింహలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి,ప్రభాతవార్త



జేష్ఠ మాసం,కృష్ణపక్షం పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోవడంతో దేవాల యంలో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాలనుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు ఉదయం వేళలో పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లను దర్శించుకుని,తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు ఆలయంలో భక్తుల సందడి కనిపించింది.

ధర్మపురి వార్త

బుగ్గారం మండల కేంద్రంలో వర్షాలు పడాలని కప్పతల్లి ఆట

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం మండల కేంద్రంలో ఆదివారం రోజున వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామంలోని పెద్దలు రైతులు యువకులు ఆధ్వర్యంలోగ్రామంలో కప్పను ఎత్తుకొని ప్రతి వాడలో సంప్రదాయబద్ధంగా ప్రతిఇంటికి వెళ్ళడం కప్పతల్లికి నీరు పోయడం వర్షాలు పడాలని కప్పతల్లి కి మొక్కి నీరు పోసి వర్షాలు పడాలని కోరడం జరిగింది. మహిళలచే గ్రామలో ఉన్న ప్రతి దేవాలయంలో దేవతలకు వరద పాశం నీరు పోయడం జరిగింది. రైతులు సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో రైతులు, మహిళలు యువకులు తదిరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

పెగడపల్లి, ప్రభాతవార్త:



రాజారాంపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మదాసు మల్లేశంకు చెందిన ఇల్లు శనివారం దగ్ధమైంది. విషయం తెలుసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ సమక్షంలో రూ.10 వేల నగదు, వంట సామాగ్రిని బాధిత కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా అన్ని విధాలా సహాయం అందించి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎగుర్ల మహేందర్, నాయకులు మిట్టపల్లి రాజేందర్ రెడ్డి, పూసాల శోభ తిరుపతి, ఇస్లావత్ రవి నాయక్, భూపతి రాములు రెడ్డి, సింగిరెడ్డి నందిరెడ్డి, లింగంపల్లి మహేష్, చెట్ల కిషన్, చాట్ల విజయభాస్కర్, కుంచె రాజేందర్, దికొండ మహేందర్, నాగవత్ తిరుపతి నాయక్, బాదినేని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ దిగ్గజ నేపథ్య గాయని ఎస్. జానకి నివాళులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

దక్షిణ భారత కోకిల"గా ఎస్. జానకికి ప్రత్యేక గుర్తింపు1938 ఏప్రిల్ 23న జన్మించిన ఎస్. జానకిఆరు దశాబ్దాలకు పైగా సినీ గాన సే17 భాషల్లో 52 వేలకుపైగా పాటలు ఆలపించిన గానకోకిమధురమైన గాత్రంతో కోట్లాది అభిమానుల మనసు గెలుచుకున్న జానకిగ్రామీణ జానపదం నుంచి శాస్త్రీయ, మెలోడీ, భక్తి గీతాల వరకు విశేష ప్రతిభారతీయ సినీ సంగీత రంగానికి ఎస్. జానకి సేవలు చిరస్మరణీయంఎస్. జానకి మృతితో భారతీయ సినీ సంగీత ప్రపంచంలో విషాదంగానకోకిల ఎస్. జానకికి సినీ, సంగీత ప్రముఖుల నివాళులు.చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆకస్మిక మరణం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతుణ్ణి వేడుకున్నారు.తెలంగాణ బీసీ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ గారు, తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం జాయింట్ సెక్రటరీ ఆరె శంకర్ గారు రాష్ట్ర బీసీ నాయకులు వెన్న మహేష్, జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు గుంటి గంగారాం,కాసారపు సతీష్ గౌడ్, బండెల మల్లయ్య, సాల్వేర్ రాజేశం, పిండేరు శ్రవణ్ కుమార్, పాపాన్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కేంద్రీయ విద్యాలయం నాణ్యమైన, విద్యకు చిరునామా

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

కేంద్రీయ విద్యాలయం తీసుకురావడంలో అందరి సమిష్టి కృషి ఫలించింది

తాత్కాలిక భవనంలో త్వరలోనే తరగతుల ప్రారంభానికి చర్యలు

కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన మంత్రి అడ్లూరి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





రాష్ట్రంలో విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంయుక్తంగా కలిసి భూమిపూజ నిర్వహించారుఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం కోసం కేటాయించిన భూమి గతంలో రైతులకు చెందినదని, భూమి కేటాయింపులో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిరంతర కృషితో రాష్ట్ర ప్రభుత్వం వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలోని ఐదు ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిందన్నారు. ఈ భూమి కేటాయింపునకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు.విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, జగిత్యాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ధర్మపురి నియోజకవర్గానికి కూడా మరిన్ని విద్యాసంస్థలు తీసుకురావాలని ఎంపీ ధర్మపురి అరవింద్‌ను కోరారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకులాల ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ విద్యా సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు.నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ 1983లో కేవలం 20 కేంద్రీయ విద్యాలయాలతో ప్రారంభమైన వ్యవస్థ ప్రస్తుతం దేశ, విదేశాలలో 1,289 కేంద్రీయ విద్యాలయాలకు విస్తరించిందన్నారు. ప్రస్తుతం 13,51,446 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 42,661 మంది బోధనా సిబ్బంది, సుమారు ఐదు వేల మంది బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. తెలంగాణకు మొత్తం 39 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కాగా, ప్రస్తుతం 37 పాఠశాలలు పనిచేస్తున్నాయని చెప్పారు.కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన, అందుబాటు విద్యకు ప్రతీకలని పేర్కొంటూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, సైన్యం, వాయుసేన, నౌకాదళం, పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రాధాన్యతతో పాటు స్థానిక విద్యార్థులకు కూడా ప్రవేశాల్లో అవకాశం ఉంటుందని వివరించారు.రష్యా, నేపాల్, ఇరాన్ వంటి దేశాల్లో కూడా కేంద్రీయ విద్యాలయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆస్ట్రోనాట్ రాకేష్ శర్మ, ప్రముఖ జర్నలిస్టు అర్నబ్ గోస్వామి, సినీనటి ఐశ్వర్య రాయ్ తదితర ప్రముఖులు కేంద్రీయ విద్యాలయాల్లోనే చదువుకున్నారని గుర్తు చేశారు.జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో సైనిక్ స్కూల్ ఏర్పాటుతో పాటు జగిత్యాలకు కృషి విజ్ఞాన కేంద్రాన్ని తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు.మంచి స్థలంలో కేంద్రీయ విద్యాలయానికి ఐదు ఎకరాలు కేటాయించిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్రీయ విద్యాలయానికి మరో ఐదు ఎకరాల భూమి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం జిల్లాకు గర్వకారణమన్నారు. విద్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ఎంపీ అరవింద్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో సైనిక్ స్కూల్‌ను కూడా మంజూరు చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి విద్యా సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు సహజమే అయినప్పటికీ, మిగిలిన సమయంలో ప్రజల సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు...జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రివర్గ ఆమోదంతో జాతీయ రహదారి సమీపంలోని అత్యంత విలువైన ఐదు ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థ జిల్లాకు శాశ్వత ఆస్తిగా నిలుస్తుందన్నారు. శాశ్వత భవనం పూర్తయ్యే వరకు తాత్కాలిక భవనంలోనే కేంద్రీయ విద్యాలయం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అనంతరం శాశ్వత ప్రిన్సిపాల్ నియామకం కూడా జరుగుతుందని తెలిపారు.జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా ఈ విద్యాసంస్థను తీసుకురావడానికి నిరంతరం కృషి చేశానని తెలిపారు. జగిత్యాల పరిసర ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం తదితర విద్యాసంస్థలు ఒకే ప్రాంతంలో ఏర్పాటు కానున్నాయని చెప్పారు.వాలంతరీ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సహజ వ్యవసాయంపై మళ్లీ పరిశోధనలు ప్రారంభించి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎంపీ అరవింద్ చేసిన కృషి అభినందనీయమన్నారు. తెలంగాణను విద్యారంగంలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ మోడల్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అనేక విద్యా కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ ఛార్జీలు, ఇతర సౌకర్యాల వ్యయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం గణనీయంగా పెంచిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.దినేష్, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, చలగల్ గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్, జగిత్యాల ఆర్.డి.ఓ. మధుసూదన్ ఇతర ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ప్రజలు చల్లంగా ఉండేలా దీవించాలి

పెద్దమ్మ తల్లి ని వేడుకున్న ప్రభుత్వ విప్ విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ప్రజలు చల్లంగా ఉండేలా దీవించాలి పెద్దమ్మ తల్లిని వేడుకున్న ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు వేడుకున్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ఆదివారం రోజున శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ దొడ్డుపల్లి జగదీష్, కొలిపాక సంపత్, ఆల్ దిస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి మహేందర్, అక్కేపల్లి క్రాంతి కుమార్, కొలిపాక నరసయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూత గడ్డల సంపత్, గంగుల సతీష్, అమిరిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అశాస్త్రీయ లక్ష్యాల ఒత్తిడి

-ప్రాణం తీసిన పోస్టల్ శాఖ టార్గెట్ల వేధింపులు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



పోస్టల్ శాఖ అధికారుల అశాస్త్రీయ లక్ష్యాల ఒత్తిడి, బెదిరింపులు ఓ నిండు ప్రాణాన్ని బలిగొన్నాయి. పెద్దపల్లి డివిజన్ జమ్మికుంట సబ్ డివిజన్ పరిధిలోని పోత్కపల్లి సబ్ పోస్ట్ ఆఫీస్ లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా పనిచేస్తున్న రిషిక, అధికారుల వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రతి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో 600 కొత్త ఖాతాలు తెరవాలనే అశాస్త్రీయమైన లక్ష్యాన్ని అధికారులు నిర్దేశించారు. ఈ క్రమంలో గురువారం పోత్కపల్లిలో నిర్వహించిన సమావేశంలో జమ్మికుంట సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ అజహరుద్దీన్ మొహమ్మద్, మెయిల్ ఓవర్ సీర్ వంగళ విద్యాసాగర్, లక్ష్యాన్ని పూర్తి చేయని పక్షంలో పుటఫ్ డ్యూటీ పెట్టి ఉద్యోగం నుండి తొలగిస్తామని రిషికను తీవ్రంగా హెచ్చరించినట్లు సమాచారం. అప్పటికే కొత్త ఖాతాల కోసం తన సొంత డబ్బును కూడా ఖర్చు చేసిన రిషిక, ఉన్నతాధికారుల బెదిరింపులు, పని ఒత్తిడితో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. అదే రోజు అర్ధరాత్రి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహ త్యాయత్నం చేయగా, చికిత్స పొందుతూ ఆదివారం నిమ్స్ ఆసుపత్రిలో మరణించారు. అధికారుల నిరంకుశ వైఖరి వల్లే రిషిక ప్రాణాలు కోల్పోయారని, ఈ ఘటనకు బాధ్యులైన ఇన్‌స్పెక్టర్ అజహరుద్దీన్ మొహమ్మద్, మెయిల్ ఓవర్ సీర్ వంగళ విద్యాసాగర్‌లను వెంటనే విధుల్లోంచి తొలగించి, కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కబ్జా కోరల్లో ప్రభురాయుడి కుంట..

❖ మన్నెగూడెం గ్రామానికి జీవనాధారమైన

నీటి వనరును కాపాడాలంటున్న రైతులు, ప్రజలు...

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి తలమానికంగా ఉన్న ప్రభురాయుడి కుంట క్రమంగా కబ్జాకు గురవుతోందని గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలకు తాగునీరు, వ్యవసాయ అవసరాలకు ప్రధాన ఆధారంగా ఉన్న ఈ కుంట పరిరక్షణపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని వారు కోరుతున్నారు. కుంటను ఆనుకుని ఉన్న కొందరు భూముల యజమానులు క్రమంగా మట్టిని పోసి కుంట విస్తీర్ణాన్ని తగ్గిస్తున్నారని, కుంట సహజ స్వరూపం దెబ్బతింటోందని రైతులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో కొండవాగు ఒర్రె ద్వారా కుంటలోకి చేరాల్సిన నీరు సక్రమంగా చేరకుండా అడ్డంకులు ఏర్పడుతున్నాయని చెబుతున్నారు. ఇటీవల కుంట పరిసర ప్రాంతాల్లో భారీగా మట్టి తరలింపు జరిగిందని, సుమారు 700 ట్రాక్టర్ల మట్టి తరలించి కుంట ఎత్తు పెంచుతూ, విస్తీర్ణాన్ని తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని చుట్టుపక్కల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో కుంటలో నీటి నిల్వ సామర్థం తగ్గి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. గ్రామంలోని పలు కుంటలు కూడా ఆక్రమణలు, నిరక్ష్యం కారణంగా నీటి నిల్వ సామర్థాన్ని కోల్పోయాయని, కొన్ని కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభురాయుడి కుంట కేవలం ఒక చెరువు మాత్రమే కాదని, అది గ్రామ ప్రజల జీవనాధారమని, కుంటల పరిరక్షణ లేకపోతే రాబోయే రోజుల్లో తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి కుంట హద్దులను గుర్తించి, ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి కుంటను పరిరక్షి ంచాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

